ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6: ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సంపుటి : 14 సంచిక 263 | సికింద్రాబాద్ | 30—6—1974 | ఆదివారం • | 4 పేజీలు · 18 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజెంట్ ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-40	6-00	8-60
మూడు నెలలకు	16-20	18-00	25-50
అర్ధ సంవత్సరానికి	32-40	36-00	58-60
సంవత్సరానికి	64-80	72-00	[illegible]

వివరాలకు — సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
59, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-3 (ఆం ప్ర)

దాత్యతకు దార్యానికి
మన్నికకు గుర్తుంచుకోండి
గణేష్
రోలింగ్ షట్టర్స్
తయారు చేయువారు
గణేష్ రోలింగ్ షట్టర్స్
అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1-8-1024 కాచిగూడ సికింద్రాబాద్-27 ఫోన్ [illegible]67

రాష్ట్ర ప్రజలకు సంతృప్తికరమైన రీతిలో పటిష్ఠ పథకం అమలు

ఆర్థిక సహకార ఒప్పందంపై నిక్సన్ బ్రెజ్నేవ్ సంతకాలు

మాస్కో, జూన్ 29 (పి.టి.ఐ)

దీర్ఘకాల ఆర్థిక సహకార ఒప్పందంపై సంతకాలు జేసిన అనంతరం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి బ్రెజ్నేవ్ అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నేడు కీవ్ యానకోసాలోని ఒరెండా వెళ్ళారు. ఆ ఒప్పందం ప్రకారం పాటు అమలులో ఉంటుంది

ఉభయదేశాల నాయకులమధ్య అక్కడ చర్చలు కొనసాగుతాయి

మాగర్భ ఆణ్వస్త్ర పరిమితులను పాక్షికంగా నిషేధించడానికి సంతకం చేశారు అంగీకారానికివచ్చినట్లు కనిపించింది అవివరాన్ని వారు వెల్లడించారనీ అయితే వివరాలు రూపొందించవలసినదిగా అధికారులను కోరారనీ అధికార ప్రతినిధి జెప్పాడు

నిక్సన్, బ్రెజ్నేవ్‌లు సోమవారం ఉదయం తిరిగి వచ్చేసరికి ఆ ఒప్పందం సిద్ధంగా ఉంచవచ్చు

యూరప్ దేశాల భద్రతకు చర్చలు గైకొనే విషయంపై మహాసభ ఏర్పాటుకు సన్నాహాలుచేసే విషయం నేడు ఉదయం సమావేశంలో చర్చకు వచ్చిందని వైట్ హౌస్ సమాచార విభాగ కార్యదర్శి జగ్లర్ చెప్పారు.

బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి స్పష్ట ప్రకటన : తరుగు ఖర్చుకు కొత్తపన్నులు విధించవద్దని సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 29

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు పట్టు తప్పకుండా పన్నులు విధించకుండా వారినిమయ్యబడుతూ పరుగున్ని రాష్ట్రప్రజలకు పూర్తిసంతృప్తి కలిగించే విధంగా అమలు పరచడం తప్పనిసరి అని ప్రకటించారు.

1974-76 సంవత్సర బడ్జెట్ పరిశీలనపై గత ఆరు రోజులుగా జరిగిన చర్చకు సమాధానం చెప్పూ "కేంద్ర సహాయం రాదు; కేంద్ర యానిధి పర్యాప్తి" అంటూ ఆవేదనగా ప్రకటించిన నిరాశావాదులను గూర్చి ప్రసావిస్తూ మీరి పరిశీలించి రుజువైనదని కేంద్రం 90 కోటు మంజూరు చేసినదని వివరించి ప్రాంతాల్లో వచ్చే అభివృద్ధి కార్యక్రమాలకోసం వ్యయపరిచడం జరుగగలదని ముఖ్యమంత్రి అన్నారు.

హైదరాబాదునగరం అభివృద్ధికి ఈ సంవత్సరం కి కేంద్రం కోటి రూపాయలు మంజూరుచేసిందని త్వరలో హైదరాబాదు నగర అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ రూపొందించడం పూర్తికాగలదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

కొత్త పన్నులద్వారా రాష్ట్ర ప్రభుత్వం అదనపు వనరులు సమీకరించే అవకాశం ఉన్నదని ముఖ్యమంత్రి సూచన పాయింగా తెలిపారు

అయితే ఈ విషయంలో తనఅభిప్రాయాలను ఆయన నిర్దిష్టంగా తెలియజేయలేదు.

1974-75 బడ్జెట్‌లో మిగతా మీదఉన్న 20 కోటు రూపాయలతమధ్యలను గురించి ఆయన ప్రస్తావించి దీనిని భర్తీచేయవలసిన ఆవశ్యకతనుగురించి నొక్కి చెప్పారు

కొత్తప్రాజెక్టులవల్ల ప్రయోజనంపొందే భూములపై ఫండించే వాణిజ్య పంటలపై పన్ను విధించే విషయంలో కిమ్మనకుండా నట్టులు చేసిన సూచనలను ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు "ఈసూచన పట్ల నేను హర్షం వెలిబుచ్చుతున్నాను"అని ఆయన అన్నారు.

తరుగుదలను పూర్తిచేయడంలో నట్టుల సహాయం కావాలని ఆయన అభ్యర్థించారు

రాష్ట్ర రాజధానినగరం అభివృద్ధికి వచ్చే ఆరుసంవత్సరాలలో మరో 10కోట్లుకేంద్రం నుండి సహాయం రాగలదనీ ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇదిగాకుండా హైదరాబాద్ నగరాభివృద్ధికి వచ్చేనెలలో రెండు లక్షలు కేటాయించినట్టుకూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

రాష్ట్రరవాణా సదుపాయాలను అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం కోరిన మూడుకోటు మంజూరు చేయడానికి తమ సుముఖతను కేంద్ర రవాణామంత్రి శ్రీ కే. పి. తిపాఠీ ఇటీవల ఇక్కడికివచ్చినప్పుడు సూచనప్రాయంగా తెలియజేశారని ముఖ్యమంత్రి చెప్పారు.

అదనపు తాల పథకంక్రింద కేంద్రం సమకూర్చిన నిధుల గురించి ప్రస్తావిస్తూ ఈ కొద్ది మొత్తాలు తనకే సంతృప్తి కలిగించలేదని అయినా ఇంకా కావాలి అంటూ కూర్చుని అని అడుగుతూపోవడంలో అర్థం లేదని ఆయన అన్నారు. కేంద్ర సహాయాన్ని వినియోగించి స్వర్ణభారతాలు సాధించిన ఆ మీదట అధిక నిధులకోసం అడగడం మంచిదన్నారు. మన రాష్ట్రం మంచే కేంద్రానికి చాలా మంచి అభిప్రాయం ఉన్నదనీ అవసరమైతే అధిక నిధులు కేటాయించడానికి కేంద్రం వెనుకాడబోదని ముఖ్యమంత్రి అన్నారు

తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్ర వెనుకబడిన ప్రాంతాలకు ప్లానింగ్‌కమిషన్ నిర్ణయించిన తః 8: 2 నిష్పత్తిని గురించి ప్రస్తావిస్తూ ఈ విషయంపై కొందరు నట్టులు చర్చ లేవదీయడానికి ప్రయత్నించారు కాని ఇది చాలా సున్నిత విషయం. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచడం ముఖ్యం పాంతీయ అసమానతల్ని తొలగించడం ముఖ్యం అని ముఖ్యమంత్రి అన్నారు.

ఆదనపు తాల పథకాన్ని అమలుపరచడంలోనూ, రాష్ట్ర సమగ్రతను పరిరక్షించే [illegible] తీసుకోవలసినదిగా అయిన [illegible] వర్గాలవారికి కోరారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టుపైన ఇప్పటికి 200 కోట్లు వ్యయమైనదనీ పూర్తి చేయడానికి ఇంకా 10 కోటు అవసరమనీ ఇంకా పోరుపాడు సొదనవరబారాజ వంటివారు వంటి లాంటి ప్రాజెక్టులకు పెద్ద మొత్తాలు కావాలని ముఖ్యమంత్రి అన్నారు కేంద్రమంత్రి శ్రీ కె. సి. పంత్ జూలైలో నాగార్జునసాగర్ సందర్శించి నమ్మకంగా వచ్చే అయిదేళ్లలో ఈ ప్రాజెక్టుకోసం అవసరమైన నిధులు కేంద్రంనుండి లభించగలవని ఆశిస్తున్నానని అయిన అన్నారు ఈ ప్రాజెక్టులను స్థానిక యత్నాలుగా కాకుండా జాతీయ ప్రాజెక్టులుగా పరిగణించాలని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

లోకోపకారశంకుస్థాపనలు చేసిన ప్రాజెక్టులన్నిటినీ అదనపు పంచవర్ష ప్రణాళికలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన దని ముఖ్యమంత్రి వెల్లడి చేశారు.

ప్రాజెక్టులను సత్వరంగా పూర్తి చేయ

మిగతా 2వ పేజీలో

రేపటినుండి కిలో 140 పైసల రేటుకు బియ్యం సరఫరా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూన్ 29

వచ్చేనెల ఒకటవ తేదీనుండి కిలో రూ. ఒకరూపాయి నలభై పైసల చొప్పున సరఫరా చేస్తానని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రాష్ట్ర విధానపరిషత్తులో నేడు ప్రకటించారు

బడ్జెట్ పై చర్చకుముఖ్యమంత్రి సమాధానమిస్తూ విద్యార్థులకు కలగనున్నట్టు ప్రస్తావించి, బడ్జెట్‌లో కేటాయించిన 18 కోట్ల రూపాయల నిధులను విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకంతంగా అభివృద్ధిచేయాలనీ అయిన సూచించారు.

ప్రభుత్వం కొత్త కళాశాలలను పారంభించబోదనీ, అయితే ప్రైవేటు సంస్థల ఆధ్వర్యాన కళాశాలలు ఏర్పాటు పథకాలను పరిశీలించగలదని అన్నారు.

రాష్ట్రంలో ఇప్పుడున్న విద్యా సౌకర్యాలను మెరుగు పరచడ పై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించనున్నదని ముఖ్యమంత్రి తెలిపారు

తాలూకా కేంద్రాలలోని ఆస్పత్రులు స్థాయిని పెంచి చేస్తున్నట్టు ఆయన చెప్పారు

వనరుల అభివృద్ధికోసం పాడి పరిశ్రమ మత్స్య పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి పథకాలు కార్యక్రమాలను చేపట్టుతారనీ, మత్స్య పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేస్తారనీ శ్రీ వెంగళరావు చెప్పారు.

విశ్వవిద్యాలయాలలో అక్రమాలనుగురించి చెబుతూ, రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఒకే రకమైన నిబంధనలు ఉంటాయని అన్నారు.

భూమిపన్ను తక్కువే రకాల ఆదాయాల వనరుల వల్ల వనరులు పరిపుష్టి అభివృద్ధి చెందినవని ఇవర్ డాపు తీసుకో

దౌత్య సంబంధాలపై భుట్టో పట్టుదలవల్ల చర్చలు విఫలం

ఒక్క సమస్యపైకూడా అనుకూల వైఖరి ప్రదర్శించలేదని బంగ్లాదేశ్ విమర్శ

ఢాకా, జూన్ 29 (పి.టి.ఐ)

ఇరుదేశాలమధ్య సంబంధాలు నెర్పరుచుకోవడంలో బంగ్లాదేశ్ ప్రధానిషేక్ ముజిబుర్‌రహ్మాన్ పాకిస్తాన్ ప్రధాని జుల్ఫికార్ భుట్టో మధ్య జరిపిన మూడు రోజుల ఆరోగ్యకరమైన చర్చలు విఫలమయ్యాయి.

19 మంది సభ్యులు కలవారంతో కలసి భుట్టో నేటి సాయంత్రం కరాచీనుండి స్వదేశానికి తిరిగి వెళ్ళారు

ఏకాభిప్రాయ రీతి ఏవయినాలపై పాకిస్తాన్ ప్రతిపాదించడం నుండి అనుకూల దరిదాపు తిరస్కరించేందుకు, సత్యజిత్‌రాయ్ నిర్వాసితులలో తిరిగి చర్చలు విఫలమైనవని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమాల్ హుసేన్ విలేకరులతో అన్నారు ఇరు దేశాల మధ్య ఆస్తి, అప్పులపంచిడీ, బంగ్లాదేశ్‌లో కష్టపడికి మిగిలిఉన్న రాయబార లక్షల నుండి పాకిస్తానీయుల పరాయీకరణ అన్నవి అందు ప్రధాన సమస్యలు.

ముఖ్యమైన సమస్యలను చర్చించడానికి పాకిస్తాన్ ఇష్టపడకపోవడంవల్లా, ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకోవడమే పక్క ఇకలేదని డాక్టర్ హుసేన్ చెప్పారు

అయితే అనుకూలమైన రీతిలో ఆ సంబంధాలను పునరుద్ధరించడానికైనా పాకిస్తాన్ నిరాకరించవచ్చునని బంగ్లాదేశ్ అంతర్జాతీయ దృష్టికి జనకట్టిన విధానాలపట్ల ఆగ్రహం సత్వరం మార్చుకొని ఒక కమిటీని నియమించాలన్నదంగ్లాదేశ్ సూచనకూడా పాకిస్తాన్ తిరస్కరించినట్లు అయిన తెలిపారు

దౌత్య సంబంధాలు ఏర్పరచాలన్న నివేదం చూపుతూ, పతిముఖ్య సమస్యను పాకిస్తాన్ పాటుపడేందని అయిన చెప్పారు "సామరస్యం సాధించగలమని ఎంతో ఆశించాము చివరకు పూర్తిగా నిరాశ చెందాం"అని కమల్ హుసేన్ అన్నారు.

సుహృద్భావ వర్చులను పెంచిపెంచ్చి, బంగ్లాదేశ్‌లో పాకీ అనుకూల బలాన్ని "ముసింబంగాలీ అనేతనినాద పలవాన్ని అంచనా వేసుకోవాలనేదే భుట్టో అంతర్మమ తంబుందనిపరిశీలకులు భావిస్తున్నారు

ఉభయ దేశాలమధ్య ఎట్టి అంగీకారం కుదిరిన సూచనకూడా సంయుక్త పకటనలో లేదు.

పాకిస్తాన్ సందర్శించ వలసినదిగా కోరుతూ బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మదుల్లాకు ప్రధాని ముజీబుర్ భుట్టో ఆహ్వానాలు అందజేసారు

అణుశక్తి రంగంలో సహకార సూచనకు భుట్టో నిరాకరణ

ఢాకా, జూన్ 29 (పి.టి.ఐ)

అణుశక్తి రంగంలో పాకిస్తాన్‌తో "బంగ్లాదేశ్ సహకారం అవసరం లేదు"నని ఢాకా ఇటీవలముందు ఇండియా చేసిన ప్రతిపాదనను భుట్టో నేడు నిరాకరించారు

ఇటీవలి అణ్వస్త్ర పరీక్షలు ఆందోళనకరమైన పరిణామాలకు దారితీసాయని సంబంధాలు మెరుగుదల కృషికి సహకారం అవసరం లేదు"నని ఢాకా ఇటీవలముందు ఇండియా చేసిన ప్రతిపాదనను భుట్టో నేడు నిరాకరించారు

ఇటీవలి అణ్వస్త్ర పరీక్షలు ఆందోళనకరమైన పరిణామాలకు దారితీసాయని బంగ్లాదేశ్ పాకీ అనుకూల బలాన్ని "ముసింబంగాలీ అనేతనినాద పలవాన్ని అంచనా వేసుకోవాలనేదే భుట్టో అంతర్మమ తంబుందనిపరిశీలకులు భావిస్తున్నారు

ఉభయ దేశాలమధ్య ఎట్టి అంగీకారం కుదిరిన సూచనకూడా సంయుక్త పకటనలో లేదు.

భారత పాకిస్తాన్ల మధ్య సంబంధాల మెరుగుదల కృషి మళ్ళీ పారంభం కావాలనే ఆశ లేదుకుంటున్నామనీ, అయితే అణ్వస్త్ర పరీక్షల ఆకస్మికతకు విచారం వెల్లడించినట్లు అయిన అన్నారు

ఇండియ ఆణుపరీక్షవల్ల పాకిస్తాన్‌లో రేడియో రాష్ట్రాలు ఇదూరి పోకిందని అయిన అన్నారు

ఆంధ్రభూమి

1-6-1974వ తేదీ నుండి నవరింపబడిన అమ్మకపు ధర

విడిప్రతి: 18 పైసలు అన్ని రోజులలో (ఆదివారంతో సహా)

చందా రేట్లు

	సానికంగా ఏజెంట్ ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.పై.	రు.పై	రు.పై.
ఒక నెలకు	5.40	6.00	8.60
మూడు నెలలకు	16.20	18.00	19.80
అర్ధ సంవత్సరానికి	32.40	36.00	39.60
సంవత్సరానికి	64.80	72.00	79.20

ఇతర వివరాలకు:

సర్క్యులేషన్ మేనేజర్

59, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-500003.

కారత వర్షుడేయన్న ఆందోళనకు ఆస్కారంలేదు

వినియోగదార్ల సమస్యలపై ఏర్పాటైన చర్చాగోష్ఠిలో కేంద్ర వ్యవసాయ మంత్రి షిండే ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 29

దేశంలో ఉత్పత్తికి తోడుగా విదేశాలనుండి కొంత దిగుమతి చేసుకొని ఆహార రంగంలో పరిస్థితిని పెంచి చిక్కులేకి లేకుండా చక్కదిద్దు కోవచ్చనీ "కొరతగా ఉన్నదన్న భయానికి" ఇక తావు ఉండరాదనీ కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఏ. పి. షిండే అన్నారు.

వినియోగదార్ల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయిన గోష్ఠిలో చర్చను పారంభిస్తూ శ్రీ షిండే పెనిచింగా అన్నారు.

1973-74 సంవత్సరం జరిపిన ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగినప్పటికి కరువు పూర్తిగా గడచి గట్టెక్కినట్టు భావించడానికి ఆస్కారంలేదని పెరుగుతున్న దర ఒత్తిడి ఇంకా ఉండనే ఉన్నదనీ రెండేళ్ళపాటు పంటలు దెబ్బ తిన్నందువల్ల ఏర్పడిన పెద్దబంధి ఒక పద్ధతిగానే తీరిపోదనీ అయిన అన్నారు

దరలు పెరుగుదలను, కట్టిని ఈ రెండిటిని ఎదుర్కోవడానికి వినియోగదార్ల సహకార సంఘాలద్వారా ప్రజల సేవాహిందం సరియైన పరిష్కారమార్గమని ఆయన

మిగతా 2వ పేజీలో

రాజ్యాంగాన్ని ఆమోదించాలని చోగ్యాల్‌కు ప్రధాని హితవు

48 గంటలలోగా సంతకం పెట్టాలని రాజుకు సిక్కిమ్ కాంగ్రెస్ అల్టిమేటమ్

న్యూఢిల్లీ, జూన్ 29 (పి.టి.ఐ)

పరస్పామిక వ్యవస్థ ఏర్పాటుకుగాను సిక్కిమ్ అసెంబ్లీ గతరాత్రి ఆమోదించిన బిల్లుకు ఆమోదముద్ర వేయవలసిందని చోగ్యాల్‌కు ప్రధాని ఇందిరాగాంధీ నేడు సలహా ఇచ్చారు

మరి 48గంటలలోగా బిల్లుపై సంతకం పెట్టి ఆమోదముద్ర వేయకపోతే సిక్కిమ్ పాలనా వ్యవస్థ విచ్ఛిన్నం కాగలదని తుది హెచ్చరిక జారీచేస్తూ సిక్కిమ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాజితాండన్ డోర్జీ ఇచ్చిన టెలిగ్రామ్ కూడా అంతకు ముందే చోగ్యాల్‌కు అందింది.

"మీ ప్రజలతోటే రాజకీయత్నించండి"దాలనీ. "వారి ఆశయాలనూ, ఆకాంక్షలనూ గౌరవించి, ప్రజాస్వామిక పథంలోకి పరివర్తన సాధించే కృషిలో గౌరవ పదవిని మీ పాత్ర మీరు నిర్వహించండి" అని చోగ్యాల్‌కు ప్రధాని ఇందిరాగాంధీ సలహా ఇచ్చారు. అసమ్మతీకరం వంటివిషాలనేవు జరిగింది.

భారత ప్రభుత్వం పంపిన రాజ్యాంగ వ్యవహారాల నిపుణుడు రూపొందించిన రాజ్యాంగ స్వరూపంపై ఇంకా చర్చలు కొనసాగించేందుకు చోగ్యాల్ యత్నించాలని "ఇంకా కాలయాపన కోసం ఆయన యత్నించారని అధికార ప్రతినిధి చెప్పారు ప్రధానితో చర్చలు జరుపుతుండగానే, చోగ్యాల్ పై తిరిగి వివరిస్తు ఆయన కార్యదర్శి పత్రికా ప్రకటన జారీచేసారు

చర్చల సరళి గురించి వివరించడానికి చోగ్యాల్ సిరాకర్ కంటారుగాంగ్‌కు ఎప్పుడు వెళ్ళేదీకూడా ఆయన చెప్పలేదు.

48 గంటలలోగా బిల్లుపై సంతకం పెట్టకపోతే వెంటనే దీనిని శాసనం జేసి చర్యలు గైకొన వలసినదిగా భారత ప్రభుత్వాన్ని కోరినట్టు చోగ్యాల్‌కు పంపిన టెలిగ్రామ్‌లో డోర్జీ స్పష్టం చేసారు

ఈ తుది అవకాశాన్ని చోగ్యాల్ ఉపయోగించుకోగలరని, సిక్కిమ్ ప్రజలు ఆశిస్తున్నట్లు కూడా ఆయన చెప్పా

1973 మే 8వ తేదిన కుదిరినఒప్పందం ప్రకారం ఆ బిల్లును శాసనం చేసేందుకు తక్షణ చర్యలు గ్రహించవలసిందని కోరుతూ భారత ప్రభుత్వానికి డోర్జీ ఆ టెలిగ్రామ్ పంపినట్లు

స్థానిక అభ్యర్థి నిర్వచనం

యువజన కాంగ్రెస్ నాయకుల ఆందోళన

హైదరాబాద్, జూన్ 29 (ఎ.ఎన్.ఎస్)

ఒక ప్రాంతంలో నాలుగేళ్ళు చదువుకుంటే ఆ ప్రాంతంలో స్థానిక అభ్యర్థిగా పరిగణనపొందవచ్చునన్న నిర్వచనంపట్ల యువజన కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఆంధ్ర ప్రజాబల్యంగల రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రజలను బానిసల స్థితికి దిగజార్చినదని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఇందసేనారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ కే. వెంకటాస్ రెడ్డి జాతీయ విద్యార్థి సమాఖ్య రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. శ్రీనివాస్, జాతీయ విద్యార్థిసంఘం రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ కే. యాదవరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు

కలకత్తాలో కాల్పులు ఒకరి మృతి

కలకత్తా, జూన్ 29 (పి.టి.ఐ)

ఇక్కడి గొలాబారి పాంతంలో కోర్టు ఉత్తరువు ఇరువర్గాల ప్రజలను చెదరగొట్టడానికి నేటిఉదయం పోలీసులుకాల్పులు జరిపగా ఒక వ్యక్తి మృతి చెందాడు మరో ఇద్దరు గాయపడినారు

ఢిల్లీలో 121 మంది వ్యాపారుల అరెస్టు

న్యూఢిల్లీ, జూన్ 29 (పి.టి.ఐ)

అక్రమ నిల్వల స్వాధీన చర్యల సందర్భంగా ఢిల్లీ పోలీసులు నేడు రక్షణ నిబంధనలు, జీవితావసర వస్తువుల చట్టంక్రింద 121 మంది వ్యాపారులను అరెస్టు చేసారు.

కచ్చతీవుపై ఒప్పందం పునఃపరిశీలనకు తమిళనాడు అఖిలపక్ష సభ అభ్యర్థన

మద్రాసు, జూన్ 29 (పి.టి.ఐ.)

కచ్చతీవు విషయంలో శ్రీలంకతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని పునః పరిశీలించి ఆట్టిప్పటికి భారతదేశ సార్వభౌమాధికారాన్ని దృఢపరచేలా ఒప్పందాన్ని సవరించాలని తమిళనాడు శాసనసభలోని అన్ని పార్టీల ప్రతినిధులు సమావేశమై ఒక తీర్మానముద్వారా భారత ప్రభుత్వాన్ని కోరారు.

సమావేశాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ప్రారంభించారు శాసనసభలోని 11 పార్టీలలో 9 పార్టీల ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

అన్నా డి.ఎం.కె ప్రతినిధి సమావేశానికి హాజరై విడనే వాకౌట్ చేశారు. తీర్మానానికి తమ పార్టీ భాగస్వామి కాదని ఆ ప్రతినిధి తర్వాత పత్రికా ప్రతినిధులకు చెప్పారు రాష్ట్రమంత్రివర్గం రాజీనామా చేయాలని అసెంబ్లీ రద్దుకావాలని చెప్పి తాను సమావేశం నుండి బయటకు వచ్చేశానని అతను చెప్పారు

ఆ తర్వాత ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి అన్నాడి.ఎం.కె సభ్యుడొకడు ఒప్పందంపై సంతకం పెట్టిన పదానికి పళ్ళుబిగించే ధైర్యం లేని వారు డి.ఎం.కె మంత్రివర్గాన్ని రాజీనామా చేయమంటున్నారని అన్నారు

టాయిలర్ పార్టీ ప్రతినిధిని ద్వారా లో ఎవరోఅ ఎగిరిపోరవి తనకు తెలియ జేశారని సమావేశం నిర్ణయానికి తానుకట్టుబడి ఉండగలనని ఆయన చెప్పారని ముఖ్యమంత్రి తెలిపారు

శ్రీ కరుణానిధి తీర్మానాన్ని పతికలకు విడుదలచేస్తూ ఒప్పందంపై సంతకాలు చేయడానికిముందు కనీసం పార్లమెంటులోని పార్టీల నాయకులను సైతం సంప్రదించకపోవడం శోచనీయమని అన్నారు

కచ్చతీవు సమస్యపై గత జనవరి మాసంలో ప్రధాని వ్రాసిన లేఖకు తన సమాధానంపై ఆ ద్వీపం భారతదేశంలో అంతర్భాగమని అది రుజువుచేయడానికి కావలసినన్ని ఆధారాలున్నాయని స్పష్టంగా పేర్కొన్నానని శ్రీ కరుణానిధి తెలిపారు.

శ్రీలంకనుండి భారత ఖాతాలో తరలింపు గురించి మాట్లాడడానికి విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ ముద్రాసుకువచ్చినప్పుడు కచ్చతీవు సమస్యపై తమిళనాడు ప్రభుత్వ అభిప్రాయం స్పష్టంగా చెప్పామని కూడా శ్రీ కరుణానిధి అన్నారు

ఆరకప్పుడు ఒప్పందాన్ని పునః పరిశీలించి అవకాశముందంటారా అని ప్రశ్నించగా సంతకాలుముందే అవకాశం మెందుకుండిదని ముఖ్యమంత్రి ఎదురు ప్రశ్నించారు

తీర్మానాన్ని పదలుశోవడానికి నిరాకరిస్తూ తమిళనాడు అసెంబ్లీ తీర్మానం ఆమోదించవచ్చునని అసెంబ్లీ సభ్యుడు శ్రీ అటల్ బిహారీవాజపేయి చేసిన వ్యాఖ్యను ఆయన దృష్టికి తీసుకుపోగా అసెంబ్లీ సమావేశం ఏర్పాటుచేసే విషయం కూడా ఆలోచించగలమని శ్రీ కరుణానిధి అన్నారు.

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING

మెట్రో జంక్షన్, బాలా గార్డెన్స్, 110 సరోజినీదేవి రోడ్, విశాఖపట్నం లేదా సికింద్రాబాద్

ప్రభుత్వంచే గుర్తించబడిన

ఈ దిగువ కోర్సులకు/ ఉద్యోగస్తులకు/నిరుద్యోగులకు, హాస్టల్‌ద్వారా/ స్వయముగా ఇంటిపొందుటకు ప్రవేశములకలవు. అప్లికేషన్ ఫారములతోనవో ప్రాస్పెక్టస్ ఖరీదు రు.3/M.O. ద్వారా రు.3-50

1. A. M. I. E.:— స్టూడెంటుషిప్, సెక్షన్ 'A', & 'B'
2. A.M.I.E.T.E (ఎలక్ట్రానిక్స్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S.I. (ఏరోనాటికల్):—స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
4. A.M.I.I.Chem.E. (కెమికల్) :— స్టూడెంట్‌షిప్, పార్టు I & II
5. I.E.R.E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజినీరింగ్) (U. K.)

ఈ పైకోర్సులన్నీ B. E. డిగ్రీకి సమానము.

6. A.M.I.A.E. (ఆటోమొబైల్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
7. L.C.E., L.M.E., L.E.E. & L.E.C.E.:— (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)
8. A.M.I.M.I. (మోటార్):— పార్టు 'A' 'B' & 'C'
9. Refrigeration & Airconditioning

ప్రవేశ అర్హత:— మెట్రిక్, ఇంటర్‌మీడియట్, బి యస్సీ.

ఇంజినీరింగ్ డిప్లొమా, మెట్రిక్ కానివారు 8,9 కోర్సులకు అర్హులు

సౌకర్యములు:— లైబ్రరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్ వసతి

బాలికలకు, మరియు పద్మాలు తరగతులకు స్కాలర్ షిప్పులు

ఆఫీసు వేళలు:— 8 A.M. TO 1 P.M. & 5 P.M. TO 8 P.M.

ప్రిన్సిపాల్
B. N. REDDY, B.E.,M.I.E.
చీఫ్ ఇంజినీర్ (Retd.)

5-7-74 నుండి క్లాసులు ప్రారంభమగును.

Admission Notification
FOR
GOVT. OF INDIA & UNION STATES RECOGNISED DIPLOMAS & DEGREES
BOYS & GIRLS — BY POST & IN PERSON — EMPLOYED & UNEMPLOYED

Admissions are open upto July 5, '74 (if seats are available) for the following courses:—

1. GRADUATESHIP (B.E.):— AMIE (I), Studentship, Section 'A' & 'B' in Civil, Mech., Electrical, Chemical, Metallurgical, Mining & Electronics & Communication Engineering.
2. GRADUATESHIP (B.E.):— Electronics & Telecommunication (AMIETE — India), Section 'A' & 'B' (The College is having its own upto-date laboratory for practicals with all modern equipments).
3. GRADUATESHIP (B.E.):— Aeronautical Engineering, Studentship, Section 'A' & 'B' (All branches)
4. GRADUATESHIP (B.E.):— Electronics & Radio Engineering (IERE — UK).
5. GRADUATESHIP (B.E.):— Marine Engineering (U.K.).
6. GRADUATESHIP (B.E.):— Production Engineering (U.K.).
7. GRADUATESHIP (B.E.):— Naval Architect (U.K.)
8. GRADUATESHIP (B.E.):— Chemical Engineering (AMII CHEM E.), Studentship, Section 'A' & 'B'
9. GRADUATESHIP (B.E.):— Metal Engineering (I.I.M. India)
10. GRADUATESHIP (B.E.):— Surveyor of The Institute of Surveyor (India).

(ALL THE ABOVE COURSES ARE RECOGNISED BY THE GOVT. OF INDIA AND ALL UNION STATES AS EQU. TO B.E. OR B.TECH. DEGREE).

11. GRADUATESHIP:— Automobile Engineering (A.M.I.A.E.). Studentship, Section 'A' & 'B'
12. A.M.I.M.I. (India):— Diploma Standard in Automobile Engineering. (For courses 11 & 12 this College is having its own workshop for practicals and also approved examination centres).
13. STATE BOARD OF TECHNICAL EDUCATION, A.P. DIPLOMAS: L.C.E., L.M.E., L.E.E., & L.C.R.E. (Entrance & Final Year).
14. GOVT. OF A.P. DIPLOMAS:— Civil, Mechanical & Electrical.
15. CITY & GUILDS (LONDON):— Electrical Diploma (L.E.E.)
16. CITY & GUILDS (LONDON):— Radio & TV
17. GOVT. OF INDIA:— Radio Officer's Course (COP)
18. DIPLOMA COURSES IN REFRIGERATION AND AIR-CONDITIONING.
19. GOVT. OF A.P.:— Agriculture Engineering
20. DRAUGHTSMANSHIP:— Civil & Mechanical Engineering

ADMISSION QUALIFICATIONS:—
S.S.C. or H.S.C. or P.U.C. or Inter or B.Sc., or Diploma Holders with any subjects.

FACILITIES OFFERED:—
Regular Morning/Evening classes for Unemployed, Employed & Shiftwise students. Workshop training. Library. Sports. Hostel facility available & postal students are given facilities to attend our Workshop training during vacations.

OFFICE HOURS:— 8 a.m. to 2 p.m. and 4 p.m. to 8 p.m.
Sunday 9 a.m. to 1 p.m.

ONE OF THE OLDEST & BIGGEST COLLEGE IN INDIA HAVING MAXIMUM RESULTS TO ITS CREDIT.
STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS.
DETAILED PROSPECTUS:— Rupees four by cash or Rupees five by money order.

THE COLLEGE OF ENGINEERS
CHIKKADPALLY, HYDERABAD-500020

పంచాంగం

ఆదివారం, జూన్ 30

స్వస్తిశ్రీ రాక్షస నామ సంవత్సర ఆషాఢ శుక్ల ఏకాదశీ ఉదయం గం 11-50 నిం॥ల వరకు తదుపరి ద్వాదశి విశాఖ రాత్రి గం 12-45 నిం॥ల వరకు. తర్వాత అనూరాధ వర్జ్యం సూర్యోదయోత్పూర్వం గం. 5.16 నిం॥ల నుండి ఉదయం గం. 6 57 నిం॥ల వరకు.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ క్రీడా రంగ సంబంధ విషయములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు, ఏకొత్త ప్రయత్నములకూ శుభము కాదు వ్యాపార ఒప్పందములు, విహారంగ సభలు శుభఫలితముల నీయజాలవు

వ్యాపారరంగం:- వెండి బంగారములు సోకులు షేరు యతాతథముగా నుండును నూనెలు, నూనెగింజలు, పత్తి, జనపనార ధర తగ్గును.

ఆంధ్రభూమి

ఆదివారం, జూన్ 30

విద్యుచ్ఛక్తి కొరత

బహు విధాల కొరతలతోపాటు మనరాష్ట్రానికి విద్యుచ్ఛక్తికొరత సైతంవచ్చిపడింది:-అవసరాలకు దాలినంత లేక అవస్థ పడుతున్నారు:- మన రాష్ట్రంలో కంటే కర్ణాటక తమిళనాడులలో విద్యుచ్ఛక్తి కరవు మరి మరీ తీవ్రంగా ఉన్నది:- వాటికంటే మనం కొంతలో కొంత నయం అనుకోవడం శుష్క సంతృప్తి:- రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ రాజారామ్‌గారు మొన్న లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఈ సమస్యపై కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ విద్యుచ్ఛక్తి పరిస్థితిని రేఖామాత్రంగా వివరించారు:- కొరతను ప్రజలు మరికొంత కాలం భరించాలన్నారు:-ప్రజలు అక్షరాలా ఇవాళ అదే చేస్తున్నారు:-భరించక చేసేదేముంది? వర్షాలు పడేవరకు ఓపిక పట్టాలన్నారు:- వర్షాభావమనం ఆలస్యమైనది:- రేపోమాపో పడతాయని ప్రజలు చాతకపక్షులవలె ఎదురుచూస్తున్నారు:- అలస్యంగానైనా పడితే సంతోషం:- మళ్ళీ వర్షాభావంవస్తే చెప్పనక్కరలేదు:- విద్యుత్ కొరత ఇంకా పెరుగుతుంది:- కర్ణాటక తమిళనాడులతోపోలిస్తే మన విద్యుదుత్పత్తీ, వినియోగమూ రెండూ తక్కువే:- పరిస్థితిని మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒకపథకాన్ని రూపొందించి ప్రణాళికా సంఘం ఆమోదంకోసం పంపించినట్లు మంత్రి శ్రీ రాజారామ్‌గారు కౌన్సిల్‌లో చెప్పారు:-పథకాన్ని అమలు చేయడానికి 50 కోట్ల రూపాయలు ఖర్చవుతుందట:- అయిదో ప్రణాళికాకాలంలోదాన్ని పూర్తిచేయాలని ఉద్దేశం:- అయిదో ప్రణాళిక అనేదే ప్రస్తానికి కట్టుకథగా పరిణమించింది:-కేంద్రప్రభుత్వం పైకి అంగీకరించకపోయినా వాస్తవంలో మాత్రం ప్రణాళికకు విశ్రాంతి నిచ్చింది:- ఇలాంటి దీర్ఘకాలిక పథకాలు ఫైళ్ళనూ దస్తరాలనూ కమిటీలనూ అదనంగా ఉత్పత్తి చేస్తాయికాని విద్యుదుత్పత్తిని పెంచలేవు:- మన రాష్ట్రంలో విద్యుత్ కొరత అనేది ఇవాళ అకస్మాత్తుగా రాలేదు. ధశాబ్దాలనుండి పీడిస్తున్నది:- ఇన్నేళ్లుగా ప్రభుత్వం ఆచరణ శూన్యమైన వాగ్దానాలతోనే కాలక్షేపం చేస్తున్నది:- వర్షాలు ఆసల్యమైనాయి గనుక ఈసారి కరువు వచ్చిందనడం కుంటిసాకు:- మొదటినుండీ మన ప్రభుత్వం ధర్మల్ విద్యుదుత్పాదనను నిర్లక్ష్యంచేసి జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల మీద విపరీతంగా ఆధారపడినందువల్ల సంవత్సరాల తరబడీ ఈ కొరత పీడిస్తున్నది:- అనుభవాలు నేర్పిన గుణపాఠాలవల్లనైనా ప్రభుత్వం తన విధానాలను మార్చుకోలేదు. అవసరంలో కనీసం సగభాగం విద్యుత్తునైనా థర్మల్ ప్రక్రియద్వారా ఉత్పత్తి చేస్తే తప్ప పరిస్థితి మెరుగుపడదు:- రెండు రకాల ఉత్పత్తుల మధ్య నిష్పత్తి అస్తవ్యస్తంగా ఉన్నందువల్ల కొరత సమస్య మనల్ని తదేకంగా వెంటాడుతున్నది:- రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారు మొన్న హైదరాబాదులో ఒక సమావేశంలో మాట్లాడుతూ విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి వచ్చే రెండేళ్లలో మెరుగు పడుతుందన్నారు. ఎలా మెరుగు పడుతుందో, ప్రభుత్వం తీసుకొంటున్న చర్య లేమిటో ఆయనవివరించలేదు:- అభివృద్ధి పథకాలు ఇక మీదట థర్మల్ ప్రక్రియకే పరిమితమవుతాయని ఆశించాలి:- రామగుండం కొత్తగూడెం విద్యుదుత్పాదక యంత్రాల సంఖ్యను పెంచడమేకాక ఇప్పుడున్న వాటి ఉత్పత్తి పాటవాన్ని సైతం పెంచగలగాలి. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించి తక్షణ చర్య తీసుకుంటే తప్ప పరిస్థితి మారే అవకాశం లేదు.

అవన్నీ దీర్ఘకాలిక పథకాలు:- ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తి ఎంత మాత్రం వృధాకాకుండా కట్టుదిట్టాలు చేయవలసిన అగత్యం ఎంతైనా ఉన్నది:- విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ రాజారామ్‌గారు మొన్న కౌన్సిల్‌లో రెండు అంశాలు చెప్పారు:- విద్యుచ్ఛక్తి ట్రాన్స్‌మిషన్ లైన్లలో విద్యుచ్ఛక్తి నష్టం మొత్తం ఉత్పత్తిలో మూడునుండి నాలుగు శాతం ఉంటుందన్నారు:- అది ఒక అంశం:- లైన్లనుండి దొంగతనంగా విద్యుచ్ఛక్తిని తీసుకొని వాడుకొంటున్న ఉదంతాలు కూడా ఉన్నాయి గనుక తద్వారా కొంత నష్టం జరుగుతున్నదన్నారు:- సంఘంలో ప్రాబల్యమూ పలుకుబడీ అధికంగా ఉన్న వర్గాలవారే విద్యుచ్ఛక్తిని ఆ విధంగా తస్కరించగలరు:- ఈ రెండింటినీ ప్రభుత్వం అరికట్టగలిగితే ఎంతో బాగుండును:-విద్యుచ్ఛక్తి దొంగతనాన్ని సంఘవిద్రోహచర్యగా పరిగణించాలి:- అసలే కొరతగా ఉన్న తరుణంలో ఇలాంటిసంఘవ్యతిరేక చర్యలను సహించరాదు:- సిబ్బంది లాఘూచీ లేనిదే తస్కరణ జరుగదు:- ప్రభుత్వం తనిఖీ యంత్రాంగాన్ని పటిష్ఠంచేసి నేరస్థుల్ని పట్టుకొని వాళ్ళను శిక్షించగలగాలి:- ఇది అనుకున్నంత సులభంకాదు. ధనిక వర్గాల ప్రాబల్యం సామాన్యమైనదికాదు:-అంతేగాక ప్రభుత్వం ఇంకో విషయాన్ని శ్రద్ధగాఆలోచించి తక్షణచర్యలు తీసుకోవాలి:- కాటకంలో విందు భోజనాలన్నట్టు కొరత సమయంలో విద్యుచ్ఛక్తి అనేక విధాలుగా వృధా అవుతుంది:- భారీ వర్తక వాణిజ్య సంస్థలు కేవలం ప్రచారంకోసం విలాసం కోసం విద్యుచ్ఛక్తిని దుబారా చేస్తున్నాయి:- ఉత్సవాలకూ పెళ్ళిళ్ళకూ భారీ యెత్తున దీపాలంకరణలు జరుగుతూంటాయి:- బాధ్యతతో ప్రవర్తించవలసిన పెద్దలే విద్యుచ్ఛక్తిని ఈవిధంగాదుబారాచేస్తుంటారు:- వీటన్నిటినీ అరికట్టగలిగే నైతిక ధైర్యం ప్రభుత్వానికి లేనంత వరకూ పరిస్థితి బాగుపడదు:- అవసరాలకుకొరత విలాసాలకు సమృద్ధి అనే విధానం మారాలి.

చవాన్ ప్రాగ్ చేరిక

ప్రాగ్, జూన్ 29 (ఎ.ఎఫ్ పి)

చెకోస్లవాకియా పర్యటనకై భారత ఆర్థిక మంత్రి వై.బి.చవాన్ నేడు ఇక్కడకు వచ్చారు.

విమానాశ్రయంవద్ద చెకోస్లవాకియా ఆర్థిక మంత్రి ఆయనకు స్వాగతం చెప్పారు.

వరంగల్, గుంటూరు పి. జి. సెంటర్లను యూనివర్సిటీలుగా మార్చే యోచన

నిధులకై యు జి సి కి విజ్ఞప్తి చేసినట్టు రాష్ట్ర విద్యామంత్రి మండలి వెంకటకృష్ణారావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 29

వరంగల్, గుంటూరు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్లను ప్రత్యేక యూనివర్సిటీలుగా రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌ను కోరిందని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలివెంకటకృష్ణారావు నేడు విధానసభలో చెప్పారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం అడిగిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ గుంటూరులోని పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్‌ను యూనివర్సిటీగా మార్చడానికి 33 లక్షలు అవసరమని ఆంధ్రా యూనివర్సిటీ ఉన్నతాధికారులు చెప్పారనీ, అందులో సగం మొత్తాన్ని విరాళాలద్వారా వసూలు చేయగలిగిన పక్షములో ప్రభుత్వం ఈ విషయంలో మిగతా ఏర్పాటు చేయగలుతుందని ఆయనఅన్నారు.

వరంగల్, గుంటూరు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్లకు ఒక్కొక్కదానికి 10 లక్షల చొప్పున ప్రభుత్వం ఇటీవల మంజూరుచేసిందని ఆయన చెప్పారు

త్వరలో ప్రారంభించనున్న కేంద్ర యూనివర్సిటీకి వరంగల్ గుంటూరు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరను అనుబంధించే ప్రసక్తిలేదని అయన చెప్పారు.

వనస్పతిధరలహెచ్చింపు ఉత్తర్వు అమలు విషయంలో విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 29 (పి.టి.ఐ)

వనస్పతిధరలు హెచ్చింపూ ఈనెల 16న విడుదలచేసిన ఉత్తర్వు, ఆ తేదీ తరువాత తయారుచేసిన ఉత్పత్తులకే వర్తిస్తుందని ప్రభుత్వం నిన్న జారీచేసిన ప్రకటనను భారత వనస్పతిఉత్పత్తిదారుల సంఘం విమర్శించింది దీనివల్లనిల్వలుబయటికిరాక వినియోగదారులకు ఇబ్బందులు పెరగవచ్చునని ఈ సంఘం పేర్కొన్నది

ధరలు పెంచినప్పుడు అది హాత నిల్వలకు కూడా వర్తింపజేయడం ఇప్పటివరకు వస్తున్న సాంప్రదాయమని, ఒకవేళ ధరలు తగ్గించిన అప్పటివరకు ఉన్న నిల్వలను వ్యాపారులుతగ్గించిన ధరకే అమ్ముతూ వచ్చారని ఉత్పత్తిదారుల ప్రతినిధి ఒకరు అన్నారు.

ఏదైన ఒక స్టాకు ఉత్పత్తి తేదీని నిర్ణయించడంలో లోపాలు జరుగవచ్చునని ఆయన అన్నారు

కార్డుదర హెచ్చింపు

న్యూఢిల్లీ, జూన్ 28 (పి టి.ఐ)

పరిమితుల కార్డుధరలు జులై 1నుండి సుమారు 8600 నుండి 4 వేల వరకు పెరుగుతాయి

అంబాసిడర్ కారుధర సుమారు 4 వేలు, ప్రీమియర్ పెసిడెంట్ ధర 3600, స్టాండర్డ్‌గజల్ ధర 2900 మేర పెరుగుతాయి

భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ నేడు ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేసింది

అంబాసిడర్ కారు ధరను 18,300 నుండి 22,277 రూపాయలకు, ప్రీమియర్ ప్రసిడెంట్ ధర 17,980 నుండి 21,610 రూపాయలకు, స్టాండర్డ్ గజల్ ధర 17,840 నుండి 21,788 రూపాయలకు పెరుగుతాయని ఆప్రకటనలో తెలిపారు

ఎత్తు జు పన్నులు, కేంద్ర అమ్మకం పన్నులు, రవాణా చార్జీలు స్థానిక పన్నులు అదనంగా ఉంటాయి.

ఇటలీ మంత్రివర్గం పట్ల విశ్వాస ప్రకటన

రోమ్, జూన్ 29 (ఎ ఎఫ్ పి)

మేరియానో రూమర్ నాయకత్వాన ఉన్న వామ పక్షాల మిశ్రమమంత్రి వర్గం పట ఇటాలియన్ పార్లమెంటు దిగువ సభ విశ్వాసం ప్రకటించింది. ప్రభుత్వానికి అనుకూలంగా 326 వోటురాగా, వ్యతిరేకంగా 225 వోటువచ్చాయి;

తిరుపతి సి. టి. వో. టి.వి. సుబ్బారావు మృతి

సికిందరాబాద్, జూన్ 29

కమర్షియల్‌టాక్స్ ఆఫీసరు శ్రీ టి. వి సుబ్బారావు నేడు ఉదయం తిరుపతిలో మరణించారు ఆయన వయస్సు 52 సంవత్సరాలు ఆయనకు భార్య ఐదుగురు కుమారులు నలుగురు కుమార్తెలు కలరు

ఆయనభౌతికకాయాన్ని నేటిరాత్రి ఇక్కడ సీతాఫల్‌మండీలోని ఆయన స్వగృహానికి తీసుకొని వచ్చారు, అంత్యక్రియలు రేపు జరుగుతాయి.

ఎమెన్ మాజీ విదేశాంగ మంత్రి హత్య

బెరూట్, జూన్ 29 (ఎ.ఎఫ్ పి)

ఎమెన్ మాజీ విదేశాంగ మంత్రి నిన్న రాత్రి ఇంటి నుండి బయటకు వస్తుండగా ఎవరోవ్యక్తులు కాల్పులుజరిపినట్టు పరదాదు. తదుపరి ఆయన చనిపోయారు.

వందటన్నుల ఉత్పాదక శక్తితో పేపర్ మిల్లు

కర్నూలులో ఏర్పాటు

1976 లో ఉత్పత్తి ప్రారంభమౌతుందని అసెంబ్లీలో వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 29

కర్నూలులో 30 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయదలచిన పేపర్ మిల్లుసర్వాణం పని యీ సంవత్సరాంతంలోగా ప్రారంభం కాగలదని పబ్లిక్‌వర్క్స్ శాఖమంత్రిశ్రీ సి. హెచ్. వెంకటరావు నేడు రాష్ట్ర విధానసభలో చెప్పారు.

రోజుకు వందటన్నులా ఉత్పాదక శక్తిగల యీ మిల్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి పత్రం లభించిందని 1976లో ఉత్పత్తి ప్రారంభించగలదని శ్రీ వెంకటరావు పరిశ్రమల మంత్రి తరపున సమాధానం చెప్పారు. శ్రీయుతులు ఎం. నాగిరెడ్డి, వి, శ్రీకృష్ణ, వంకా సత్యనారాయణ ప్రశ్నకు సమాధానంగా ఆయన అలా చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు జోక్యం చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్, తిమ్మయ్య కెమికల్ అండ్ బదర్స్‌తో కలసి ఉమ్మడిరంగంలో యీమిల్లును నెలకొల్పు తున్నాయని చెప్పారు. భద్రాచలం వద్ద న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతి పత్రంకోసం ఎదురు చూస్తున్నామని శ్రీ వంకా సత్యనారాయణ, ఎ. శ్రీరాములు అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఉమ్మడిరంగంలో కొత్తఫ్యాక్టరీల ఏర్పాటు విషయంలో సాధిక పారిశ్రామిక వేత్తకు ప్రాధాన్య మివ్వడమే ప్రభుత్వ విధానమని అనుబంధ ప్రశ్నలపై జోక్యం చేసుకుంటూ శ్రీ వెంగళరావు చెప్పారు రోజమండ్రి ఆంధ్రాపేపర్ మిల్లు విస్తరణకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంలో తప్పులేదని తాను చెప్పినట్టు వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ, దురాశతలంలో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ ఏర్పాటు సాధ్యమేనని పరిసరాలలోని ఓనికి అవసరమైన కర్ర, వెదురు లభించగలదని శ్రీ వెంగళరావు చెప్పారు. భద్రాచలం ఫ్యాక్టరీ ఏర్పాటుకు 40.50 కోట్లు కర్చు కాగలదని అంచనా వేసారని, దానిని ఉమ్మడి రంగంలోనే ఏర్పాటు చేస్తారని ఆయన వివరించారు. ఈ ఫ్యాక్టరీకి విదేశీ సహాయం అవసరం లేదని, పెద్దపెద్ద వ్యాపార సంస్థలను పోత్సహించడం ప్రభుత్వ విధానంకాదని ముఖ్యమంత్రి చెప్పారు.

జూలై 5న లాల్‌దర్వాజ మహాకాళి జాతర

హైదరాబాద్, జూన్ 29

లాల్‌దర్వాజ మహాకాళి దేవాలయంలో వచ్చేనెల 5 నుండి 15వ తేదీవరకు వార్షికోత్సవాలు జరుగుతాయి.

దేవాలయ ధర్మకర్తల సంఘానికి ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీయుతులు డి. లక్ష్మణరావ్ వైద్య (అధ్యక్షుడు) అల్లాడి శంకరరావు, ఎన్. విద్యాసాగర్ (ఉపాధ్యక్షులు) కె. ప్రకాశ్ (ప్రధాన కార్యదర్శి) ఎస్. జ్ఞానేశ్వర్, యు. సదాశివరావు ఎ. సుధాకర్ పి జగన్ (కార్యదర్శులు) జి. వి. పటేల్ (సహాయకార్యదర్శి) ఆర్. లింగ్య (కోశాధికారి).

వ్యవసాయకార్మికులకనీసకూలి నిర్ణయంకాకుంటే తిరుగుబాటు

విధానసభలో బడ్జెట్‌పై చర్చసందర్భంగా వంకా సత్యనారాయణ హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 29

రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులకు త్వరలో కనీసకూలిని నిర్ణయించి అమలు జరపని పక్షంలో వారు తిరుగుబాటుచేయడం తథ్యమని నేడు విధానసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

1974-75 బడ్జెట్‌పై ఆరు రోజులపాటు జరిగిన సాధారణ చర్చ ముగింపు సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఆహారధాన్యాల ధరలు పెరగకుండా అరికట్టడానికి భూస్వాములు, పెద్దమిల్లర్లు ఆక్రమంగా నిలువచేసిన ధాన్యాన్ని బయటపెట్టించడం, ధాన్యం వ్యాపారంలో మధ్య దళారీలనెదరలేకుండా చూడడం అవసరమని అన్నారు.

ప్రభుత్వం ధాన్యం ప్రాక్యూర్‌మెంట్ విషయంలో భూస్వాములను వదలి చిన్న కమతాలవారిని పీడిస్తున్నదని ఆయన ఆరోపించారు.

గత ఆరునెలల కాలంలోనూ అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలూ తీసుకోలేదనీ, ప్రభుత్వం అవినీతిని అరికట్టలేని పక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవని శ్రీ సత్యనారాయణ హెచ్చరించారు.

బడ్జెట్‌పై చర్చలో అంతకు ముందు ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎన్. వెంకటయ్య ప్రసంగిస్తూ ప్రభుత్వనిధుల సద్వినియోగాన్ని గురించి పరిశీలించడానికై ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఇండిపెండెంటు సభ్యురాలు శ్రీమతి డి. ఇందిరాదేవి ప్రసంగిస్తూ రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికై హెచ్చునిధులను కేటాయించడం అవసరమని సూచించారు. గోదావరి త్రిడ్డి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుండి లభిస్తున్న సహాయం కేంద్ర సహాయ జాబితాలోనికి రాకూడదని అన్నారు

కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించే ప్రతిపాదనను గురించి ప్రస్తావిస్తూ కాకినాడ రేవు అభివృద్ధికి నిధులు లభించని స్థితిలో ఎరువుల ఫ్యాక్టరి నిర్మాణంవిషయం సందేహాస్పదమేనని ఆమె అన్నారు.

శ్రీ ఎ. వెంకటరెడ్డి ప్రసంగిస్తు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిన కొనసాగించాలనీ, దానిని బహుళార్థసాధక ప్రాజెక్టుగా రూపొందించి రాయలసీమకు సిద్ధపరుచుట సోరాన్ కిల్చంబలను [illegible]

కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి ఎన్. విజయలక్ష్మి ప్రసంగిస్తూ కోస్తాజిల్లాలోని మెరక ప్రాంతాల్లోని గ్రామాలలో మరిన్ని చౌకదుకాణాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి వి రత్నయ్య మాటాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలు క్రమబద్ధమైన రీతిలో జరగాలని అన్నారు.

కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి సరోజిని అనందాబాయి ప్రసంగిస్తూ రాష్ట్రంలోని పెద్ద పట్టణాలన్నింటిలోనూ ట్రైనేజి నిర్మాణ కార్యక్రమాలను త్వరలో పూర్తి చేయాలని సూచించారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ డి. వెంకటేశం ప్రసంగిస్తూ గ్రామ ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించదలచే వారికి మరిన్ని రీతులలో సహాయాన్ని అందజేసి ప్రోత్సహించాలని సూచించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీఎస్.ఆర్. దీన్ ప్రసంగిస్తూ విశాఖపట్టణం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరారు.

కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి బి. నరోజినమ్మ ప్రసంగిస్తూ కేంద్రం రాష్ట్రానికి లభింపజేసే ప్రత్యేక సహాయాన్ని 90కోట్ల నుండి నివందల కోట్లకు పెంచాలనిసూచించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీజి. సోమశేఖర్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో జాతీయ బ్యాంకుల శాఖలు మరిన్ని ప్రారంభించేట్టు చూడాలని సూచించారు ఈ చర్యవల్ల గ్రామ ప్రాంత ప్రజల ఆర్థికావసరాలకు తోడ్పడడమేకాక కొంతవరకు నిరుద్యోగులకు ఉపాధికల్పనకు వీలవుతుందని ఆయన అన్నారు

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. అప్పుడుదొర ప్రసంగిస్తూ రైతులకిచ్చిన రుణాలమీద, భూమి శిస్తులమీద పెనాల్టీలను ఈ సంవత్సరాంతంవరకు రద్దు చేయడం అవసరమని అన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వెంకటరత్నం నాయుడు ప్రసంగిస్తూ రావూర్ తాలూకాలో గత 12 సంవత్సరాలుగా పూర్తికాకుండా ఉన్న ఏడు నీటిపారుదల పథకాలను త్వరలో పూర్తిచేయడం అవసరమని సూచించారు.

మరో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జె. ముత్యాలు ప్రసంగిస్తూ సాలూరువద్ద జూట్ మిల్లు నిర్మాణ పథకాన్ని త్వరలో అమలు జరపాలని కోరారు.

బడ్జెట్‌పై చర్చకు సమాధానం

(1వ పేజీ తరువాయి)

దానికి దోహదం చేకూర్చే నిమిత్తం ఆయకట్టు అభివృద్ధి పోరును ఏర్పాటు చేయనున్నట్టు తెలియజేశారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరతను దృష్టిలోనుంచి కొత్తగూడెం, దిగువ సీలేరు ప్రాజెక్టులు రానున్న రెండేళ్ళలో పూర్తయి ఉత్పత్తి ప్రారంభించినపుడు పరిస్థితి మెరుగవుతుందని ముఖ్యమంత్రి అన్నారు శ్రీశైలం ప్రాజెక్టు పూర్తయిన పుడు 770మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం విద్యుచ్ఛక్తి వాడకంపై విధిస్తున్న ఆంక్షలను రానున్న ఐదారు నెలలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి మెరుగైనపుడూ తొలగించ వచ్చునని ఆయన అన్నారు.

సింగరేణి కాలరీస్ విస్తరణ కార్యక్రమం గురించి కూడా శ్రీ వెంగళరావు ప్రస్తావించారు ఘూపర్ థర్మల్ స్టేషన్‌ను కేంద్ర ప్రాజెక్టుగా ఈప్రాంతంలో నెలకొల్పుతారని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

రాష్ట్రంలో నూతనపరిశ్రమలు స్థాపించడానికి బాగా అనువైన వాతావరణం ఉన్నదని పరిశ్రమ విషయంలో తగిన ప్రోత్సాహ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగాఉన్నదని ఆయన చెప్పారు

కృష్ణానదీజలాల వివాదంపై ట్రిబ్యునల్ ఆధారు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని విశదీకరణలు కోరినదని ఆయన తెలిపారు రానున్న పార్లమెంటు సమావేశంలో ఈ అవార్డుపై చర్చ జరగవచ్చు కాబట్టి తాని విషయంలో ఏమీ వ్యాఖ్యలు చేయదలచుకోలేదని ఆయన అన్నారు.

భూసంస్కరణల చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చగానే ఈ సంస్కరణలను అమలు జరపాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని ఆయన అన్నారు. ఈ లోపల కనీస పరిమితుల ఎకరాల బంజరును భూమిలేనివారికి పంచిపెట్టాలని, రానున్న ఐదునెలలో పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన తెలిపారు. ఈ సమస్యను చర్చించడానికి వచ్చే నెల 2వ తేదీనుండి కలెక్టర్ల సమావేశం ఏర్పాటుచేసినట్లు ఆయన చెప్పారు

అధికధరలను అరికట్టడం ఉపన్యాసాల ద్వారా సాధ్యంకాదని ఆయన చెప్పారు దేశం మొత్తంమీద ధరల పెరుగుదలతో పోల్చిచూసే రాష్ట్రంలో ధరల పరిస్థితి చాలా మెరుగుగా ఉన్నదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఈధరల పెరుగుదలను ఆందోళనలు, ఉద్యమాల ద్వారా అరికట్టడం సాధ్యంకాదని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో విద్యుత్ నిల్వలు సరిపడ ఉన్నాయని చెపుతూ జూలై 1 నుండి రాష్ట్రమంతటా, ముఖ్యంగా కార్మికులు నివసించే ప్రాంతాలలో మరిక విద్యుత్తును కిలో రూపాయి నలభై పైసలకు సరఫరా చేస్తామని ఆయన చెప్పారు దొంగ నిల్వదారులపైన బ్లాక్‌మార్కెటీర్లపైన గట్టి చర్యలు గైకొంటామనిఆయన హెచ్చరించారు

జూన్ 1నుండి రైతులకు ఎరువుల సరఫరాను కార్డులద్వారా క్రమబద్ధంచేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా ముఖ్యమంత్రి సమర్థించారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి, రాష్ట్ర స్థాయిలోను తాలూకా పంచాయితీ స్థాయిలోను కమిటీలను నెలకొల్పినట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలోను సహకార సంస్థల వ్యవస్థను సంవత్సరంలోగా బాగుచేయ్యాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి సమర్పించిన మిగతా అంశాలివి; (1) గుంటూరు, వరంగల్ పోస్టు గ్రాడ్యుయేటు సెంటర్లను పూర్తి స్థాయి యూనివర్సిటీలుగా మార్చే ప్రతిపాదన (2) తాలూకా ఆస్పత్రుల స్థాయిని పెంచడం (3) స్వయం ఉపాధి పథకాల కింద రుణాలివ్వాలని బ్యాంకులకు నచ్చచెప్పడం,

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా సంతృప్తికరంగా ఉన్నదని ఆయన చెప్పారు. పోలీసులు దౌర్జన్యాలు సాగిస్తున్నారని ప్రతిపక్షాలవారుచేసిన ఆరోపణలను ఆయన గట్టిగా తిరస్కరించారు చట్టాలకు కట్టుబడి ఉన్నవారిని పోలీసులు ఏమీచేయరని ఆయన హామీ ఇచ్చారు.

ఉర్దూకు ప్రాముఖ్యతను ఇవ్వడం కొనసాగిస్తామని ఆయన చెప్పారు.అవసరమైన కోట్లల్లో ఉర్దూ బోధనాభాషతో తరగతులు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. కొన్ని హైకోర్టుల్లో ఉర్దూ సెక్షనును మూసివేసారన్నమాట నిజంకాదని అయన చెప్పారు.

ఇథియోపియాలో సైనిక తిరుగుబాటు

అడిస్‌అబాబా, జూన్, 29 (రాయిటర్)

ఇథియోపియాలో సైనికబలాలు అధికారంకై ప్రసం చేసుకొని మంత్రులు, తదితర అధికారుల అరెస్టులను పెంచుతూన సాగిస్తున్నవి.

అరెస్టయినవారిలో ప్రధాని ఎండెల్ కాట్సూచుమ్నోస్ కూడా ఉన్నారు. గత మార్చిలోనే అయన ప్రధానిగా చక్రవర్తి హెయిలీసెలాసీ నియమించారు. ఇప్పటికే పలువురు మంత్రులను మాజీ మంత్రులను ఉన్నతాధికారులను అరెస్టుచేసి, మిలటరీ హెడ్‌క్వార్టర్స్‌కు పంపుతున్నామని సైనికాధికార ప్రధానికిచెందినవారు తెలుపుతున్నారు,

ఇథియోపియాను విదేశాలకువెళ్ళే విమానాలన్నింటిని సైనికులు తనిఖీచేసి; దేశీయులను దించివేసున్నారు. నేరెక్కడినుండి ధోమ్‌కు వెడుతున్న విమానాలనుండి పలువురు ఇథియోపియన్లను దింపివేశారు

అరెస్టయినవారిలో మాజీ విదేశాంగ మంత్రి కూడా ఉన్నారు అయితే సైనిక బలాలు ఏర్పాటుచేయనున్న నూతన పథకాలలో అయనకు స్థానంఉండే సూచనలు కన్పిస్తున్నాయి.

లామ్ భ్రకవర్తి హెయిలీసెలాసీకి; ఇథియోపియా ప్రజలకు విదేశీయులమనీ, "ప్రజల హర్షసహకారంకోరుతున్నామని" రేడియో ప్రసారంలో సైనికవర్గం ప్రకటించింది.

ట్రైలర్ హెచ్చింపువల్ల ఆర్.టి.సి.పై 46 లక్షల అదనపు భారం

జనరల్ మేనేజర్ అజిత్‌సింగ్ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 29

ట్రైలర్ల ఉత్పత్తిదారులు అన్ని రకాల ట్రైలర్ల ధరలో 16 శాతం పెంచారు.

రాష్ట్రరోడ్డు రవాణా కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ అజిత్‌సింగ్ నేరెక్కడ ఈ విషయం చెప్పారు

దీనివల్ల కార్పొరేషన్‌కు సంవత్సరానికి 46 లక్షల రూపాయల మేర అదనపు భారం పడుతుందని ఆయన అన్నారు. గత నెలలో రిజిస్టర్డ్ ధరలో 27 శాతం పెరిగిందని షెవర్లెట్ ట్రైలర్ ధరలో 57శాతం పెరుగుదల కనిపించినదని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల బస్‌సర్వీసుల నిర్వహణ వ్యయం కోటిన్నర రూపాయలకు పెరిగినదని శ్రీ అజిత్‌సింగ్ అన్నారు.

జూలై 5

తెలుగు చిత్రానికి సింగీతం దర్శకత్వం

కన్నడలో "సంస్కార్", తమిళంలో "దిక్కాట పార్వతి" వంటి చిత్రాలకు దర్శకత్వం వహించి ప్రఖ్యాతి నార్జించిన తెలుగు దర్శకుడు సంగీతం శ్రీనివాసరావు సీతి నిళాయిలో తర్వాత మళ్లీ తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు. అది ఎన్. కృష్ణంరాజు నిర్మిస్తున్న తొలి చిత్రం. యీ నెల 21 నాడు మద్రాసు ఎ. వి. యం. స్టూడియోలో నిర్మాణ కార్యక్రమం ప్రారంభమైనది. అన్నపూర్ణావారు పెడుదలచేసే ఆ చిత్రంలో రంగారావు, రంగనాథం, గిరిబాబు, అలురామలింగయ్య శారద, కృష్ణకుమారి, మమత మొదలగువారు ఉన్నారు.

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధవైద్యము
పరిపీజము(బుద్ధ)

లక్షలాదిమంది సరియైన బలహీనతచే అంగముచిన్నదై అవసర కాలంలో అసంతృప్తి అవ్వడం జరుగుతుంది. ఇటువంటి వారికి ఎటువంటి ఆపరేషన్ లేకుండా సమ్మతంగా చేయబడును. స్వయంగా సంప్రదించండి:
శ్రీబాలాజీవైద్యశాల డాక్టరేవర
టి. బి. రోడ్ ఫోన్ 5651 తెనాలి
బ్రాంచి: 9డి.శివాజీస్ట్రీట్,మద్రాస్-17
(Suvarna)

వైశ్య హాస్టలు

వైశ్యహాస్టళ్లలో ప్రవేశమునకై దరఖాస్తులు ది 15-7-74తేదీ వరకు వైశ్యవిద్యార్థులనుండి రు. 10.00 పదిరూపాయలు) రిజిస్ట్రేషన్ ఫీజుతో సహా తీసుకోబడును. దరఖాస్తుఫారములు ది. 1-7-74 నుండి 10-7-74వరకు వైశ్య హాస్టలు ఆఫీసు నుండి ఇవ్వబడును. విద్యార్థులకు ఇంటర్వ్యూ హాస్టలు ఆఫీస్ ఆవరణలో. ది. 21-7-74 తేదీ ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి జరుపబడును. విద్యార్థులు ఇంటర్వ్యూ సమయమున (1) మార్కులపట్టిక (2) కాలేజి ఫీజు చెల్లించిన రసీదు లేక బోనఫైడ్ సర్టిఫికెట్‌తో సకాలమునకు హాజరు కావలయును. పై సర్టిఫికెట్లలో ఏది లేకపోయినను దరఖాస్తులు పరిశీలింపబడవు.

తేరాల జగదీశ్వర్‌గుప్త
సెక్రెటరీ
వైశ్యహాస్టలు బాగీగూడ స్టేషన్‌రోడ్డు
హైదరాబాద్

స్కూలరు షిప్పులు

హైదరాబాద్ నగరములో నివసించు పేద ఆర్యవైశ్య బాలబాలికలు మాధ్యమిక, ఉన్నత పాఠశాలలో చదువు వారికి వారి యోగ్యతను బట్టి స్కూలరు షిప్పులు ఇవ్వబడును. దరఖాస్తు చేయగోరువారు ట్రస్టు బోర్డు కార్యాలయమునుండి దరఖాస్తు ఫారములు 1-7-74 సోమవారంనుండి 8-7-74 వరకు నియమిత వేళలలో అనగా (ఉదయం 9.00 నుండి 12.00 మరియు సాయంత్రం 5.00 నుండి 8.00 వరకు) పొందవచ్చును పూర్తి చేసిన ఫారములు ది॥ 10-7-74 లోగా కార్యాలయమునకు అంద జేయవలయును.

దివి. 14-7-74 ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి ఇంటర్వ్యూలు తీసుకొని మంజూరు అయిన వారికి స్కూలరు షిప్పులు వెంటనే బెల్లించబడును.

తేరాల జగదీశ్వర్ గుప్త
కార్యదర్శి

హాబ్ డబ్
(అలిండియా రిజిష్టరు నెం. 409)
పిల్లల దగ్గు, కరుపు నొప్పి, మలబద్ధకము, రొమ్మునొప్పి మరియు అనేక రోగములకు 41 సం॥ నుండి హైదరాబాదు దక్కనులో 16 జిల్లాలలో వాడుకలో నున్నది. ఈమందు ప్రతి మెడికల్‌షాపులో మరియు అన్నిస్టోర్లదొరుకును. ధర 0-45 పైసలు.
హాబ్ డబ్ కం,
టి॥ దబాకానా అబ్దుల్ ఖయూం వీధి,
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్-1
ఆం. ప్ర. ఫోన్ నెం. 41984
(IZRA)

చిత్రభూమి

రాష్ట్రంలో చిత్రపరిశ్రమాభివృద్ధికి పి. గంగాధరరావు సూచనలు

రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వమే వదిపోరు ఉండే ఒక స్టూడియోనిర్మించి అక్కడ్నుంచి ఒక్కో నిర్మాతకు లీజ్‌కు ఇవ్వాలని లేదా అమ్మివేయాలని, అది సాధ్యంకాదనుకుంటే ఫిలిమ్ చేంబర్లు ప్రతినిధులను, స్టూడియోలు నిర్మించదలచినవారిని మాతం సమావేశపరచి ముగ్గురు సభ్యులతో కూడుకున్న పరిశీలన కమిటీనివేసి ఆ కమిటీ చెప్పినట్టుగా చేయవలసినదని చలనచిత్ర వ్యవహారాలుచూచేశాఖ అధికారికి స్పష్టమైన ఆదేశాలివ్వాలని సుప్రసిద్ధ నిర్మాత పి. గంగాధరరావు శుక్రవారం నాడు ఒక పత్రికా గోష్ఠిలో సూచించారు.

తమ కొత్త చిత్రం నిర్మాణానికిఏర్పాట్లు చేసుకోడానికి నగరాన్నికివచ్చిన గంగాధరరావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌లో శ్రీసారథిస్టూడియో ఏర్పాటుపారంభదశలో తాను మూడుచిత్రాలు నిర్మించిన విషయాన్ని గుర్తు చేస్తూ సబ్సిడీ పథకం వచ్చిన తర్వాత ఆ స్టూడియోలో తనకు కాల్‌షీట్‌లభించని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దానికి స్టూడియో నిర్వాహకులది తప్పని చేనన్నారు. ఆ పరిస్థితులలో నేనున్నా నా కార్యవలసిన వారికి ఇచ్చుకుంటాను. అందు చేత ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి విమర్శన చేసుకోవాలి. స్టూడియో సౌకర్యాలు లేనిదే సబ్సిడీ ఇచ్చి ప్రయోజనం లేదని మేము ఇదివరలో చెప్పాము. ఇప్పుడు లక్షరూపాయలకు పెంచినప్పటికి కూడా మళ్లీ అదే జరుగుతుంది. స్టూడియో ఎవరి ఆధీనంలో ఉంటే వారికి లాభం కలుగుతుంది. మిగతా వారు ఇక్కడికి రాలేరు కనుక ప్రభుత్వం వెంటనే స్టూడియో వసతులను పది బోర్లకు పెంచి నాలుగు యూనిట్ల పరికరాలు తెప్పించిపెట్టి, ముఖ్యమంత్రి పరిశ్రమ ప్రముఖులను లాంఛనంగా ఆహ్వానిస్తే అప్పుడు పరిశ్రమ హైదరాబాద్‌లో తప్పనిసరిగా పెరుగుతుందని గంగాధరరావు అన్నారు.

ఎన్టీ రామారావు, పసాద్ బ్రహ్మానంద చిత్రపురిలో కొంత పని ప్రారంభించారు వారిని ముఖ్యమంత్రిపిలిచి ఉదారమైన వరతులతో రుణ మొత్తాలు విడుదల చేస్తే అరునెల్లోవారు వక్కని స్టూడియోలు నిర్మించగలరని గంగాధరరావు అన్నారు. రామారావుగారు కె మెరా పరికరాలన్నీ కొత్తవి తెప్పించి సిద్ధంగా ఉంచారు. యల్. వి. ప్రసాద్‌వద్ద ఎన్నో యూనిట్లు ఉన్నాయి అని అన్నారు. బి. నాగిరెడ్డిని కూడా సగం పాపానీ హైదరాబాద్‌లో పెట్టుమని అడగవచ్చునన్నారు.

చిత్రపురి పథకం

ఒక ప్రశ్నను సమాధానమిస్తూ నాకు ఆర్థిక వసతిలేదుగనుక ప్రభుత్వం 90 శాతం రుణం ఇచ్చే పక్షంలో ఆరునెలల్లో నేనూ ఒక స్టూడియో నిర్మించి యేడాదికి లక్షరూపాయల చొప్పున తిరుస్తానని ఆయన అన్నారు. స్టూడియో నిర్మాణానికి పదిలక్షలు ఖర్చవుతుంది. ఇదిలక్ష రూపాయల చొప్పునపదిచి తాలకుసరిపడేసబ్సిడీమొత్తం సబ్సిడీతిరిగిరాదు. కానిస్టూడియోలకుఇచ్చిన డబ్బు వడితోసహా తిరిగివస్తుంది. పైగా మీరు కోరుకున్నట్టు ఇక్కడ పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది. మన రాష్ట్రం నుండి పస్తుతం ఏటా ఎనిమిదికోట్ల రూపాయల మూలధనం మద్రాసుకు వెడుతున్నది. అది మనరాష్ట్రానికి ఏవిధంగాను తిరిగి రావడంలేదు. అది మనకు మిగులుతుంది అని గంగాధరరావు వెల్లడించారు. అంతేకాక కొన్ని వేలమందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. మన రాజధానిలో సాంస్కృతిక వాతావరణం ఏర్పడుతుంది అని ఆయన అన్నారు.

చిత్ర పరిశ్రమ రాజధానిలో వృద్ధి చెందడమే శ్రేయస్కరమని అంటూ శ్రీ గంగాధరరావు బ్రహ్మానంద చిత్రపురికి కొండా లక్ష్మణ్ బాపూజీ పంతులుగా ఉన్నప్పుడు వేసిన బృహత్ పథకం సర్వోత్కృష్టమైనదని అన్నారు. స్టూడియోలతో పాటు నటులకు, నిర్మాతలకు సాంకేతిక నిపుణులకు పని వారికి ఒకచోట వసతి కలిపిస్తే, అది భారత దేశపు హాలీవుడ్ అవుతుందని దాన్ని పునరుద్ధరించి అమలుపరచడం మంచిదని అన్నారు. అక్కడ రామారావు, ప్రసాద్ రెండు స్టూడియోలుకడితే పక్కన మరికొందరు స్వంత వనరులతో స్టూడియోలు నిర్మించే అవకాశంకూడా లేకపోలేదని అన్నారు.

ప్రభుత్వం ఒక అధికారినివేసి, ఆయనకు తగిన ఆదేశాలిచ్చి ఫిలిం చేంబర్ల ప్రతినిధులతో కమిటీవేస్తే. తక్కిన విషయాలన్నీ చేంబర్లు మేము చూచుకుంటామని ఆయన అన్నారు.

రాష్ట్రంలో తొలి చిత్ర నిర్మాత

గంగాధరరావు రాష్ట్రంలోమొట్టమొదటి చిత్రం "మాయింటి మహాలక్ష్మి"ని నిర్మించిన వ్యక్తి. ఆ చిత్రానికి జాతీయ అవార్డు లభించినది. తర్వాత ఆయన అవార్డులు పొందిన అనేక చిత్రాలు నిర్మించారు పూర్తి కామెడీలు నిర్మించారు. పెద సార్లు లతో నిర్మించారు. ఇటీవల అందరూ కొత్తవారితో పూర్తిగా ఔట్‌డోర్‌లో "నీరలేని అడవి" చిత్రాన్ని నిర్మించారు. ఆ చిత్రం బాగా నడిచింది. విజయవాడలో శతదినోత్సవం కూడా చేసుకోబోతున్నదని ఆయన చెప్పారు.

మంచి చిత్రాలను కొత్త స్టూడియోలలో నిర్మించవచ్చునని రుజువు పరచడమేగాక స్టూడియోకు వెళ్ళకుండా కూడా నిర్మించవచ్చునని నేను రుజువుపరచానని అంటూ గంగాధరరావు సబ్సిడీ ఇచ్చేటప్పుడు రికార్డింగ్ రీరికార్డింగ్ వంటి వాటికి మినహాయింపులు ఇవ్వడం పరిశ్రమ అభివృద్ధికి దోహదం చేయదని అన్నారు. ఒకనాడు సారథిలో రికార్డింగ్ రీరికార్డింగ్ జరిగింది మినహాయింపు లభించే సరికి ఆ విభాగం అంతరించిపోయింది అలాగే స్థానికంగా అనుబంధ వ్యాపారాల అభివృద్ధికి ఇన్సెంటివ్‌లే ఏ దోహదం జరగలేదు. కనుక సబ్సిడీ పొందడానికి కొన్ని అర్హతలను విధించాలని అన్నారు. ఉదాహరణగా 75 శాతం మంది నటులు రాష్ట్రంలో నివసించే వారిని తీసుకున్న చిత్రాలకే సబ్సిడీ ఇస్తామని షరతు పెట్టవచ్చునన్నారు. సబ్సిడీ విషయంలో ఇప్పుడున్న నియమాలు నిర్మాతలను వేధించేవిగాతప్ప పరిశ్రమాభివృద్ధికి దోహదం చేసేవిగా లేవన్నారు. ఆదాయం పన్ను క్లియరన్స్ సర్టిఫికెట్ మాపాలనే నియమం నిర్దేతుకమైనదని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.

కొత్త చిత్రం

కె. బాలచందర్ తమిళచిత్రం "బెబుదా పనుకున్నా" అనేదాన్ని గంగాధరరావు తెలుగులో నిర్మించబోతున్నారు. ప్రభ, సుధీర్ అందులో ముఖ్యపాత్రలు నిర్వహిస్తారని, పి సాంబశివరావు దర్శకత్వం వహిస్తారని చెప్పారు ఆగస్టులో ప్రారంభించే ఈ చిత్రాన్ని కూడా పూర్తిగా ఔట్‌డోర్‌లో నిర్మిస్తారు. కణ్వశ్రీ మాటలు వ్రాస్తున్నారు.

* * *

నాగేశ్వరరావు సూచనలు

హైదరాబాద్ ఫిలిమ్ క్లిక్స్ అసోసియేషన్ వార్షిక మహాసభగడచిన ఆదివారం జరిగినది మహాసభను సుప్రసిద్ధనటుడు అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభించారు. మహాసభ ఆమోదించిన తీర్మానాల సారాంశాన్ని అసోసియేషన్ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికైన టి. యస్. పట్టాభిరామారావు ఆరంభంలో ముఖ్య అతిథికి వివరించి చెప్పారు. అందులో ముఖ్య తీర్మానం రాష్ట్రంలో చిత్ర పరిశ్రమాభివృద్ధికి సంబంధించినది

నాగేశ్వరరావు తమ ప్రసంగంలో అసోసియేషన్ చేసిన తీర్మానాలు చాలా సబబుగా ఉన్నాయనిహర్షం వకటించి పరిశ్రమకు బాలారిష్టాలు గడిచేవరకు విమర్శకులు సానుభూతితో వ్యవహరించాలని సూచించారు. హైదరాబాద్‌లో చిత్రపరిశ్రమకు పెరిగితీరుతుంది. అదినాదృఢ నమ్మకం అనిఅంటూ నాగేశ్వరరావు గత పదేళ్ళలో వచ్చిన ఒడుదుడుకులను వివరించారు. పరిశ్రమ ఒకచోట పెరిగితే మంచిది ఆ తదుపరి శాఖలు ఏర్పడితే ఏర్పడవచ్చు అయితే మిత్రులు విజయవాడలోనో, విశాఖలోనో కడతానంటే పెకండ్ బెస్టుగా నేను వ్యతిరేకించను అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో చిత్రపరిశ్రమ పెరగాలంటే మద్రాసులో స్థిరపడిపోయిన నిర్మాతలు స్వరాష్ట్రంపట్ల కొంతఅభిమానం చూపి కొంతత్యాగానికి సిద్ధపడాలని అన్నారు ప్రభుత్వానికి ఉత్సాహం ఉన్నది కాని అవగాహనలేదు. ఇదివరలో పరిశ్రమాభివృద్ధికి ఒక అవకాశం వచ్చిపోయినది. ఇప్పుడు మరోఅవకాశం వచ్చింది దీన్ని జారవిడువరాదు. అనుపానులు తెలిసిన మీబాధ్యత ఈదశలో చాలా ఉన్నది పరిశ్రమను ప్రభుత్వాన్ని ఉత్సాహ పరచడం మీ బాధ్యత పరిశ్రమ పెరిగితే మీకు వాటాలు పెరుగుతాయి అని అన్నారు.

సబ్సిడీ ఒక్కటి పెంచినంత మాత్రాన ఏమీకాదని నాగేశ్వరరావు స్పష్టంచేశారు మద్రాసునుండి హైదరాబాద్‌కు విమానం టికెట్టు 70 రూపాయలు ఉన్నతోజుల్లో ప్రభుత్వం 50 వేల సబ్సిడీ ఇచ్చింది. ఇప్పుడు విమానం చార్జీ 225 వరకు పెరిగింది. దాన్నిబట్టి లెక్క వేసుకోండి. కనుక ఈసబ్సిడీ పెద్ద ఆకర్షణకాదు. నిజానికి ఇవ్వవలసిన దానికంటే చాలా తక్కువ. ఇది పడనేవారు ఉన్నారు. వారు ఒక విషయం గమనించాలి. యేటా మనం 70 చిత్రాలు నిర్మిస్తున్నాము. ఒక్కో దానిపై కనీసం 20 లక్షలు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. అదంతా రాష్ట్రానికి రాబట్టాలంటే సబ్సిడీ ఇవ్వడం వ్యాపారరీత్యాకూడా అవసరం అని నాగేశ్వరరావు అన్నారు.

అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన బి.ఎ.వి కాండిల్య ధన్యవాదాలర్పించారు.

(ఎన్నికలు, తీర్మానాల పాఠాల వివరాలు ఆంధ్రభూమిలో ఇదివరకే ప్రచురితమైనాయి.)

బంగారు కలలు

అన్నపూర్ణావారి "బంగారు కలలు" కుటుంబ పేమలు, త్యాగాలకు సంబంధించిన చిత్రం దీనిలో సరోజ రవికి సోదరి అనే వివయం కొంత సస్పెన్స్. దుక్కిపాటి మధుసూదనరావు పతి చిత్రంలో ఏదో కొత్తపని చేసిచూపడం పరిపాటి, ఈ చిత్రంలో వహీదారెహమాన్‌చెత సరోజ పాత్ర వేయించారు. ఆమె తెలుగు సంభాషణలు సుప్రసిద్ధ రేడియోనటి శారదా శ్రీనివాసన్‌చేత చెప్పించారు. చిత్రాన్ని కొంతభాగం హైదరాబాద్‌లో ఔట్‌డోర్‌లోతీశారు కొన్ని దృశ్యాలను గోవావరకు వెళ్ళి చిత్రీకరించారు. రంగుల ఫొటో గ్రఫీబాగున్నది సెల్వరాజ్ ఛాయాగ్రహణ దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు, పాటలు చిత్రీకరణలో కొత్త పద్ధతిని అవలంబించారు. తెరమీద దృశ్యం జరుగుతుంటే ఒక పక్కన బిట్‌కారంలో నాయకుడో నాయికనో పాటపాడటం చూపారు. బాగానే ఉంది కొన్నిచోట్లజూడ్ ఉపయోగించారు. అదేకొంచెం కంచికిఇబ్బంది కలిగించినది. రాజేశ్వరరావు సంగీతం పర్వాలేదు

ఈ చిత్రానికి వహీదారెహమాన్‌ఆకర్షణ కావచ్చు. మరో విధంగా జడువు కూడా కావచ్చు. ఆమె గొప్పనటేమీ ప్రదర్శించలేకపోయింది నాగేశ్వరరావు రవిపాత్ర మిత్రదనంగలపాత్ర.అయినపటికొట్టివేయండి. జ్యోతిషాతలో లక్ష్మీచలిపిలిపనాన్ని, హాస్యాన్ని ప్రదర్శించినది శేషగిరిగా సత్యనారాయణ రవి తండ్రిగా రంగారావు, తమ్ముడుగా రాజబాబు, దుష్టపాత్రలో అల్లు రామలింగయ్య డాక్టర్‌గా గిరిబాబు, ఇంకా మమత మొదలగువారు పాత్రోచితంగా నటించారు. కాంతారావు జ్యోతి తండ్రిగా ఆ తరహా పాత్రను అవలీలగా నటించగలనని నిరూపించుకున్నారు.

వివాహిత స్త్రీకి నుంగళసూత్రం ఉండటం అవసరమని ఒక సన్నివేశంలో విలన్ చేతనైనా బాలా సమర్థవంతంగా చెప్పించారు సంభాషణలు రచయితలు హైదరాబాద్‌నగర వాతావరణాన్ని గురించి కూడా సందర్భోచితంగా పస్తావించారు. ఇటువంటి మంచి అంశాలు చాలా ఉన్నాయి కాని శేషగిరివంటి వ్యక్తి ఇంకే కారణం చేతనైనా సరోజను వెంటపడి బాధించాడంటే బాగుంటుందేమోకాని దబ్బుకోసం ఆమెను మోసగించడానికి (పెళ్ళినాటికి ఆమెకుఉన్న అంతస్తునుబట్టి) ఆస్కారం కనిపించదు. యదనపూడిసులోచనారాణి కథ వ్రాసారు. మోదుకూరి జాన్సన్, గోపి సంభాషణలు వ్రాశారు. నవయుగివారు ఈ చిత్రాన్ని విడుదల చేశారు.

మళ్ళీ 'బాలనాగమ్మ'

జె. కె. ప్రొడక్షన్ పేరిట జయకృష్ణ "బాలనాగమ్మ" కథను మళ్ళీ తెరకెక్కిస్తున్నారు. ఈసుమన్‌కలర్‌లో నిర్మించే ఈ చిత్రానికి జూన్ 18నాడు విజయాగార్డెన్‌లో తొలిపాట రికార్డింగ్ జరిగింది. సుసర్ల దక్షిణామూర్తి సంగీతదర్శకత్వంలో కోపల పాడిన పూజాగీతాన్ని రికార్డు చేశారు. సి.యస్. రావు దర్శకుడు సత్యనారాయణ ఈచిత్రంలోమాయలమరాఠీపాత్రనిర్వహిస్తున్నారు. ఇతరనటీనటుల నియామకంపూర్తి చేసుకునిఆగస్టులో షూటింగ్‌పారంభిస్తారు

* * *

ధ్రువచిత్ర చిత్రం పేరు "చిన్ననాటి కలలు"

ధ్రువచిత్ర పేరిట తమ్మారెడ్డి కృష్ణమూర్తి సమర్పిస్తున్న చిత్రానికి "చిన్ననాటి కలలు" అని నామకరణం చేశారు.

టి. లెనిన్‌బాబు దర్శకత్వంలో కృష్ణం రాజు, గుమ్మడి, జయంతి, పమీల, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు, పి వెంకటేశ్వరరావు, కె వి. చలం, రమాప్రభ, రూప్సీ, పువ్వుకుమారి, సుజాత, మొదలగువారు నటిస్తున్నారు. దీన్ని లక్ష్మీ ఫిలిమ్స్‌వారు విడుదల చేస్తారు.

* * *

చక్రవాకం చిత్రానికి కాశ్మీర్‌లో షూటింగ్

సురేష్ మూవీస్ అధినేత డి. రామానాయుడు ఈస్టమన్‌కలర్‌లో నిర్మిస్తున్న "చక్రవాకం" చిత్రం ఔట్‌డోర్ షూటింగ్ ఈ మధ్య కాశ్మీర్ లోయలో జరిగింది

శ్రీనగర్, గుల్మార్గ్ పహల్గాం లలో దాల్‌లేక్ పరిసర ప్రాంతాలలో "కోత్తగా పెళ్ళయిన పురవాడికి..." అన్న యుగళ గీతాన్ని శోభన్‌బాబు, వాణిశ్రీలతో గుర్రాల మీద, స్లెడ్జెస్‌మీద చిత్రీకరించారు. అక్కడే హీరో హీరోయిన్ల ప్రణయ దృశ్యాలుకూడా చిత్రీకరించారు.

"ఈ నదిలో నా హృదయం..." అన్న మరో పాటను పహెల్‌గామ్‌లో ఒక నది ముఖద్వారంవద్ద ప్రారంభించి నదీ ప్రవాహంతో పాటు అరవైమైళ్ళ దూరం ప్రయాణించి చిత్రీకరించారు

"అదవిపిల్లల్లేఎక్కడోపుట్టినది..."అనే పాట చిత్రీకరణలో వాణిశ్రీ అందాలచిందే కాశ్మీరు దుస్తులో కాశ్మీరు కన్యలా కనిపిస్తుంది."వీణ లేని తీగను-నీవు లేని బతుకును..." కథానాయకను వెతుక్కుంటూ నాయకుడుశోభన్ పాడే ఈపాటలో కొంత భాగం కూడా కాశ్మీరులో చిత్రీకరించారు. మిగిలిన పాట భారతదేశంలో గల అనేకానేక పుణ్యక్షేత్రాలలో సాగి కన్యాకుమారిలో ముగుస్తుంది. ఈ చిత్రానికి దర్శకులు శ్రీ వి. మధుసూదనరావు

జూలై నెలలో కారంచేడులో జరిగే దసరా ఉత్సవాల దృశ్యాల చిత్రీకరణతో చిత్రం దాదాపు పూర్తవుతుంది.

శోభన్‌బాబు వాణిశ్రీ, యస్. వి. రంగారావు, నాగభూషణం, పద్మనాభం, జి. వరలక్ష్మి, రాజసులోచన, పుష్పకుమారి గాక నిర్మాత రామానాయుడు కూడా ఒక ముఖ్యపాత్ర తన పోషిస్తున్నారు. మాటలు: ఆదార్య ఆత్రేయ, కెమెరా: మార్క్ బార్‌క్లే. సంగీతం: కె. వి. మహాదేవన్, విడుదల నవయుగ.:

బి.ఎస్. రెడ్డికి నగరంలో జూలై 8వ తేదీన సన్మానం

చలన చిత్ర పరిశ్రమకు గణనీయమైన సేవ చేసినందుకుగాను రాష్ట్రపతి నుండి పద్మభూషణ అవార్డు, ఆంధ్రా యూనివర్శిటీ నుండి డాక్టరేట్ పొందిన సుప్రసిద్ధ దర్శక నిర్మాత బి. యస్ రెడ్డికి హైదరాబాద్‌లో రానున్న 8వ తేదీనాడు ఘన సన్మానం జరపడానికి ఒకసన్మానసంఘం ఏర్పడినది. అసెంబ్లీ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి, ఉస్మానియా వైస్ ఛాన్సిలర్ శ్రీ నరోత్తమరెడ్డి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు, పోలీసు కమిషనర్ శ్రీ పి వి జి కృష్ణమూర్తి, శ్రీ నార వెంకటేశ్వరరావు, శ్రీ కె వి గోపాలస్వామి, శ్రీ కాళిగడ్డ శ్రీనివాసరావు, శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు, శ్రీ టి. సుబ్బరామిరెడ్డి, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, సభ్యులు

జూలై 8వ తేదీనాడు జూబిలీ హాలులో ఈ సన్మాన సభ జరుగుతుంది సభకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహిస్తారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యస్. ఓబులరెడ్డి కానుకలు అందజేస్తారు.

* * *

దాసరి దర్శకత్వంలో "తిరపతి"

ప్రసాద్ ఇంటర్నేషనల్స్ పతాకంక్రింద నిర్మాత ప్రసాద్ నిర్మిస్తున్న "తిరపతి" చిత్రం తాలూకు షూటింగ్ కార్యక్రమం మేనెలలో పదిహేనవ తేదీన మైసూరు సమీపంలో వున్న శ్రీరంగపట్నంవద్ద గల బాబూ రాయిన కోపుల్ అనే గ్రామంలో "తప్పెట్లో తాళాలోయ్" అంటూ నారాయణరెడ్డి వ్రాసిన గీత చిత్రీకరణతో పారంభమైనది రాజబాబు, జయసుధ, పిల్లలతో చిత్రీకరణ జరిపారు. తోరణ స్థంభం పడుతున్నా లెఫ్టుచేయక మైసూరు నుంచి జనరేటరు లైట్లు తెప్పించి రాత్రి సమయంలో కూడా షూటింగు జరిపారు.

కొసరాజు వ్రాయగా జానకి, చక్రవర్తి పాడిన మరోపాట "పోయిరారా తిరపతి" రాజబాబుతోను పిల్లలతోను చిత్రీకరించారు. "ఏడుకొండలవాడా వెంకన్నా వెంకన్నా" అని డాక్టర్ నారాయణరెడ్డి వ్రాసిన మరోపాట ఎస్. పి. బాలసు బహ్మణ్యం పాడగా రాజబాబు, రంగారావు, జయసుధలతో చిత్రీకరించారు.

గోపి వ్రాసిన "రాయిరా దేముడు"అనే పాటను బాలసుబహ్మణ్యం పాడారు మైసూరు పట్టణ వీధులలో రాత్రిపూట సత్యనారాయణతో ఆపాట చిత్రీకరించారు

ఆరుద్ర వ్రాసిన "ఏంచూడాలి, ఇంకా ఏం చూడాలి" అనే పాటను జానకి, సత్యనారాయణ పాడారు. దాసరి గోపాలకృష్ణ వాయగా జానకి అల్లురామలింగయ్య "దేశం పన్నెండుసార్లు నారాయణమ్మ" అనే మరోపాట పాడారు.

రాజబాబు, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, కొమ్మినేని, గిరిబాబు మురళీమోహన్, రంగారావు, చిట్టిబాబు, గోకిన రామారావు, జయసుధ, శ్రీవిద్య, నిర్మల, రాజశ్రీ, మొదలైనవారు తారాగణంలో ఉన్నారు. స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: దాసరి నారాయణరావు, నిర్మాత: వీరమాచనేని ప్రసాద్.

ఈవారం థియేటర్లు
30-6-1974 నుండి 6-7-1974 వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం.ఏ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ 1-9-1113/20, దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

గ్రహస్థితి

శుక్ర, కేతువులు, వృషభంలో;
రవి,బుధ, శనులు మిథునంలో;
కుజుడు కర్కాటకంలో;
రాహువు వృశ్చికంలో;
గురుడు కుంభంలో;
చంద్రుడు తుల, వృశ్చికం, ధనుస్సు, మకరాల్లో.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1, ఏ ప్రిల్ 15 మే 14 మధ్య పుట్టినవారికి)

డబ్బు చేతిలో ఆడక కొంత ఇబ్బందిగానే ఉంటుంది. దాని ఏ కార్యకలాపాలు నిలిచిపోవలసిన తీవ్ర పరిస్థితి మాత్రం ఏర్పడదు. ముఖ్యావసరాలకు ఏదో రీతిగా చివరి క్షణంలోనైనా మీ చేతికి డబ్బు అందుతూనే ఉంటుంది సాధ్యమైనంత వరకూ దుబారా లేకుండా ముందుగానే ఆలోచించి వహించడం అవసరం. మీరు అందోళన చెందినంతగా ఏ విషయంలోనూ చికాకు పరిస్థితులు ఎదురుకావు. అడుగడుగునా ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు లభిస్తూనే ఉంటాయి సాహిత్య కళారంగాలలో మీ పతిభకు రాణింపు ఏర్పడుతుంది శుభకార్యనివారాలలో మీకెవైనా శుభవార్త అందవచ్చు.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి, మృగశిర 1, 2, మే 15 జూన్ 14 మధ్యపుట్టిన వారికి):-

సోమ మంగళవారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగలవిలున్నవి. కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది. ఆదాయానికి మించిన ఖర్చులు ఎదురౌతాయి బంధువులను అతిథులను ఆదరించడానికై మీరు ఆదనంగా డబ్బు ఖర్చుచేయవలసి యుంటుంది. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేసున్న ప్రయత్నాలు ఏ కొంతయినా కావసినప్రయత్నే చెప్పవచ్చు. వృత్తి వ్యాపారాలు యథారీతిగానే సాగిపోతాయి. రాజకీయ నాయకులు సమూహంలో తమ ప్రముఖతను పెంచుకొనే అవకాశంకలుగుతుంది.

మిథునం

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 జూన్ 15 జూలై 14 మధ్య పుట్టినవారికి)

మీ శ్రమకు తగిన ఫలితం తప్పక లభిస్తుంది అందువల్ల మీ శక్తి సామర్థ్యాలను కేంద్రీకరించి మీ ఆశయ సాధనకై కృషి చేయడం అవసరం వృత్తి వ్యాపారాలలో మాదుగలకై మీరు చేసున్న ప్రయత్నాలు వెంటనే అనుకూల ఫలితాలు నీయలేకపోవచ్చు. కాని నిరాశ చెందనవసరంలేదు జాయింటు వ్యాపార ప్రతిపాదనలనుసరించి పరిశీలించి ఒప్పందాలు కుదుర్చుకొనడం మీ పురోభివృద్ధికి దోహదం చేసుంది సిరాస్తి సంపాదన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కోర్టువ్యవహారాలనురాజీమార్గాలలో పరిష్కరించుకొనడం ఉచితం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష జూలై 15 ఆగస్టు 14 మధ్య పుట్టినవారికి)

ఏ విషయంలోనూ తొందరపాటు నిర్ణయాలు పనికిరావు పరిస్థితులను సరిగా అవగాహన చేసుకొని నిగ్రహంతో వ్యవహరించడం అవసరం. మీ కుటుంబపెద్దలి స్వస్థుల ఆరోగ్యవిషయంలో శ్రద్ధవహించవలసి యుంటుంది డబ్బు విపరీతంగా ఖర్చు అవుతూనే ఉంటుంది కాని అవసరమైన డబ్బు ఏదోరీతిగా చేతికి అందుతూనే ఉంటుంది. విద్యా సాంస్కృతిక రంగాలలో మీ పతిభకు పరిగణన లభిస్తుంది. ఉద్యోగాలలోఉన్నవారు తమ పెఅధికారుల మెప్పును పొందడానికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది. వృత్తి వ్యాపారాలో కొత్త సమస్యలు తలఎత్తుతాయి.

సింహం

(మఘ, పుబ్బ, ఇత్తర 1, ఆగస్టు 15 సెప్టెంబరు 14 మధ్య పుట్టినవారికి)

శుక్ర శనివారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగలవిలున్నవి. కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది. ఆదాయానికి మించిన ఖర్చులు ఎదురౌతాయి బంధువులను అతిథులను ఆదరించడానికై మ

గ్రహ బలం

(శివ పేజీ తరువాయి)

మేషం

(భరణి 2,3,4 కృత్తిక 1 పాదం వారికి)

ఆదాయం. మీ ఆర్థికస్థితి మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది

కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త, 1,2 సెప్టెంబరు 15 అక్టోబరు 14 మధ్య పుట్టిన వారికి)

ప్రస్తుతంలో మీరు ఏదితలపెట్టినా అది విజయం కావడమంటూ ఉండదు. దాధాపుగా పట్టింది బంగారమౌతుందని చెప్పవచ్చు. సాహిత్య కళారంగాలలో మీ పరిశ్రమ రాణింపు ఏర్పరుతుంది. విందులలో వినోదాలలో పాల్గొంటారు నూతన వ్యక్తులతో పరిచయమూ, సభలలో గౌరవము మీ మనస్సుకు ఎంతో ఆనందాన్ని చేకూరుస్తాయి. బంధువుల నుండిగాని, మీ తులనుండి గాని మీకు బహుమతులు లభిస్తాయి. ఉద్యోగాలలో ఉన్నవారు పై అధికారుల మెప్పు ద్వారా లాభాలను పొందుతారు. ప్రయాణాలు లాభదాయకం అవుతాయి.

తుల

(చిత్త 3,4 స్వాతి విశాఖ 1,2,3 అక్టోబర్ 15, నవంబర్ 14 మధ్యపుట్టినవారికి)

మీ ఆర్థికస్థితి మీ కీవారంలోసంతృప్తి నీయగలదిగానే ఉంటుంది, ఈ వారంలో మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్నా ఏ కొంత మొత్తాన్నయినా నిలువ చేసుకొనా వీలుంటుంది. సిరాస్తి సంపాదన ప్రయత్నాలు కలసివస్తాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్నప్రయత్నాలు అనుకూల ఫలితాలనిస్తాయి వృత్తులు వ్యాపారాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. మీ వల్ల సహాయంపొందిన వారినుండి లభించే కృతజ్ఞతభావాన్ని ఆనందపరవసుల్ని చేస్తుంది రాజకీయ నాయకులు తమ పలుకుబడిని పెంచుకొన గల్గుతారు.

వృశ్చికం

(విశాఖ4, అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15-డిసెంబరు 14 మధ్య పుట్టిన వారికి)

అన్ని విషయాలలోనూ మీరెంతో నిగ్రహంతో వ్యవహరించవలసి యుంటుంది మీ పై ఆధారపడి ఉన్నవారి పట్ల సేవా మీరు మలకనగా వ్యవహరించడం తగదు. ఒక్కొక్కప్పుడు మీ సహాయం పొందిన వారే మీకు వ్యతిరేకులై మీ అభివృద్ధికి అవరోధాలను కలిగించే పరిస్థితి ఏర్పడవచ్చు. భార్యాభర్తల మధ్య కలహాలు రాకుండా సామరస్య ధోరణితో వ్యవహరించడం అవశ్యకం ఉద్యోగాలలో ఉన్నవారు పైఅధికారుల నుండి మాటరాకుండా జాగ్రత పడవలసి యుంటుంది వృత్తి వ్యాపారాల్లో కొత్తసమస్యలు ఎదురౌతాయి ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంటుంది. ఆరోగ్యం విషయంలో తగు ముందు జాగ్రత్తలు అవసరం

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1. డిసెంబరు 15 జనవరి 13 మధ్య పుట్టిన వారికి)

ఎంతో శ్రమ పడిన తర్వాతగాని మీరు ఆశిస్తున్న ప్రయోజనం కొంతయినా సమకూరే వీలుండదు. అనేక వ్యవహారాలు మీ మనస్సుపై ఒత్తిడిచేస్తూ మీకు వీశాంతి లేకుండా చేస్తాయి మీకు తప్పక సహాయపడతారని ఆశించిన మీసన్నిహితమిత్రులు సమయానికి అందు బాటులో లేకుండా పోతారు. యింట్లో పిల్లల అనారోగ్య పరిస్థితి మీకు మరింత ఆందోళన కలిగిస్తుంది. ముఖ్యావసరాలకు చాలినంత డబ్బు చేతిలో లేక ఇతరుల వద్దకు అప్పుకై బయలుదేరవలసి యుంటుంది. ప్రయాణాలు లాభదాయకం కాజాలవు. వాహనాలు నడపడంలో మీ మనస్సూ తొందరపాటు కూడదు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2, జనవరి 14 ఫిబ్రవరి 14 మధ్య పుట్టిన వారికి)..

నిరుద్యోగులుగా ఉన్నవారు తమకు నచ్చిన ఉద్యోగంలోనూ, వృత్తిలోనూ చేరిపోయే అవకాశం ఉంది వృత్తులు, వ్యాపారాలు త్వరితమైన అభివృద్ధిని సాధించగల్గుతాయి మీ ఆర్థికస్థితి మీకు అన్ని విధాలా సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది బంధువులు, మిత్రులు మీ క్షేమానికి విచ్చేయడమూ, వారిని ఆదరించి మీరు మన్ననలు పొందటమూ సూచింపబడుతున్నాయి రాజకీయ నాయకులు అధికారయుతమైన పదవులలో నియోగింపబడే వీలున్నది సాహిత్యకళారంగంలో మీ పతితకు రాజీపు ఏర్పడుతుంది విందులలో వినోదాలలో పాల్గొంటారు నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది

కుంభం

(ధనిష్ఠ3,4, శతభిషం,పూర్వాభాద్ర1,2,3 ఫిబ్రవరి 15 మార్చి 14 మధ్యపుట్టినవారికి)

ఈ వారాంతంలో మీరు ఏదిగర పడేలానికైనా విరోధియా తగా వెళ్ళవీలున్నది దూరాన ఉన్న బంధువుల రాకవల మీ మనస్సుకు ఆనందం లభిస్తుంది నూతన వస్త్రాభరణాలు కొనుగోలుచేసే వీలున్నది మీ పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలు మీ మనస్సును విశేషంగా ఆకర్షిస్తాయి ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు కలసివస్తాయి ఈ విషయంలో ఉన్నత స్థాయిగల మీమిత్రుల సహాయసహకారాలు మీకు తప్పక లభిస్తాయి. వ్యాపారంలో త్వరితమైన అభివృద్ధిని సాధించగల్గుతారు. ఆరోగ్యం విషయంలో మాత్రం శ్రద్ధ అవసరం

మీనం

(పూర్వాభాద 4, ఉత్తరాభాద్ర, రేవతి మార్చి 15 ఏప్రిల్ 14 మధ్యపుట్టిన వారికి)

ఆర్థిక పరిస్థితి మీకు సామాన్యమైన తృప్తినీ మాత్రమే అందజేయగల్గుతుంది మీ అంతస్తుకు మించిన ఖర్చులు ఎదురు కావడంవల్ల మీరు ఇదివరలో తలపెట్టి కున్న కొన్ని పనులను బాయిదా వేయవలసి వస్తుంది బుధ, గురువారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా తప్పక విజయవంతం కాగలవు కాని ఈ విషయంలో మీరు మీసన్నిహితులనే ఆధారపడవలసి యుంటుంది మీకు సహాయపడతారని ఎదురుచూసిన వ్యక్తులు సకాలంలో మీకు అందుబాటులో లేక పోవటం ఉద్యోగంలో మార్పులకై ప్రయత్నించడానికిది అనువైన సమయం కాదు ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. ప్రతి ది

పరిశ్రమ స్థాపనకు సౌకర్యాల సత్వరకల్పన

ముఖ్యమంత్రి వెంగళరావు హామీ

హైదరాబాదు, జూన్ 29 (పి.టి.ఐ)

పరిశ్రమల స్థాపనకు అవసరమైన నీరు, విద్యుచ్ఛక్తి మొదలగు పాతిపదికి అవసరాలను శీఘ్రగతిన సమకూర్చడం ద్వారా రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి పటిష్ఠ ముఖ్యత్వంచనలేకుండా కృషి చేసుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న ఇక్కడి ప్రకటించారు.

రామచంద్రాపురంలో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి అనుబంధ పరిశ్రమలు నెలకొల్పడానికై ఉద్దేశించిన పారిశ్రామికవాడ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తూ ముఖ్యమంత్రి వెంగళరావు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా రెండేళ్ళలో మెరుగుపడుతుందని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ప్రత్యేకనిధులు నిచ్చినదని ఆయన చెప్పారు పరిశ్రమలు శీఘ్రగతిన అభివృద్ధి చెందాలంటె పాతిపదిక సౌకర్యాలను జాప్యంలేకుండా సమకూర్చడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన అన్నారు

పరిశ్రమలు నెలకొల్పదలచుకున్నవారు ఒక్కొక్కరికి ఒక కార్యాలయం చుట్టూ తిరిగే బాధ తప్పించడానికై ఈ పన్నులన్నిటినీ సమన్వీకృతమైన రీతిలో నిర్వహించే బాధ్యతను ఇకముందు పారిశ్రామిక పునాది నిర్మాణ వ్యవహారాల కార్పొరేషన్ స్వీకరిస్తుందన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేసారు. పరిశ్రమలు త్వరగా ఉత్పత్తి పారంభిస్తూ ఈ పరిశ్రమల నెలకొల్పడానికి సేకరించినభూమి మూల్యంలో కొంత సబ్సిడి ఇవ్వాలని కూడా యోచిస్తున్నామని పరిశ్రమలు కొలకొల్పితే సరిపోదనీ ఉత్పత్తికూడా త్వరగా ప్రారంభం కావాలనీ ముఖ్యమంత్రి వెంగళరావు అన్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో రవాణాశాఖా మంత్రి శ్రీ జె. బొక్కారావు కూడా ప్రసంగించారు.

బస్సుచార్జీల హెచ్చింపు వ్యతిరేకోద్యమం

సికింద్రాబాద్ విద్యార్థి, యువజన సమావేశ ఏకగ్రీవ నిర్ణయం

సికిందరాబాద్, జూన్ 29

సికిందరాబాద్ విద్యార్థులు, యువజనులు నేడు శ్రీ టి. డి గొపీశంకర్ అధ్యక్షతన సమావేశమై, బస్సు చార్జీల హెచ్చింపు వ్యతిరేక ఉద్యమం సాగించడానికి ఏకగ్రీవంగా నిర్ణయించారు.

వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థి నాయకులు శ్రీయుతులు హరి భాస్కర్, సి. నాగభూషణం, వి. బాబు, సి. చంద్రకుమార్, మహేందర్, కె. సత్యయ్య, మోహన్, బి. సత్యనారాయణ, పెంటప్ప ప్రభృతులు పసంగించారు

బస్సు చార్జీల హెచ్చింపులో ఆర్ టి సి వెఖరిని నిరసిస్తూ, చార్జీలను యదాపూర్వస్థాయికి తగ్గించాలని వక్తలు తమ పసంగాలలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు

బలహీన వర్గాల సమస్య

జంట నగరాలలో ఆర్ టి సి బస్సు చార్జీల హెచ్చింపుపట్ల తీవ్ర నిరసనను తెలుపుతూ ఇక్కడ ఏర్పాటయిన రాష్ట్ర హరిజన, గిరిజన ఇతర వెనుకబడిన వర్గాల సంఘ సమావేశంలో తీర్మానం ఆమోదించారు బస్సుచార్జీల హెచ్చింపువల బలహీనవర్గాల ప్రజలు పెక్కు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తీర్మానంలో పేర్కొన్నారు

పెంచిన చార్జీలను వెంటనే తగించాలని తీర్మానంలో ఆర్. టి సి. అధికారులను అభ్యర్థించారు

"స్థానికఅభ్యర్థిత్వం"పై ఆందోళన అనివార్యం

మహబూబ్‌నగర్ ఆస్పత్రుల సిబ్బంది నాయకుని ప్రకటన

మహబూబ్‌నగర్, జూన్ 29

పట్నూత పరకం ప్రకారం నాలుగు సంవత్సరాలుగా ఒకచోటఉన్న వ్యక్తి ఉద్యోగాల విషయంలో స్థానిక అభ్యర్థిగా పరిగణించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోచిస్తున్నటు వెలువడినవార్త తెలంగాణ ప్రజలో తీవ్రమైన ఆందోళన కల్గిస్తున్నది. స్థానిక అభ్యర్థిఅనే పదానికి పైనిర్వచనం స్థిరపడేటట్లయితే తెలంగాణ ప్రజలు ఆంధ్రాంతం వారికి అన్ని అవకాశాలనూ, హక్కులనూ ధారాదత్తం చేసినట్లే అవుతుంది తెలంగాణలోని భావితరాలవారు జీవనతనంలో మగిపోక తప్పదు ఈ పరిస్థితిలో తెలంగాణ విద్యార్థులు యువకులు తమ హక్కుల సంరక్షణకై మరోసారి తిరుగుబాటు చేయవలసి వస్తుందని ఆరోగ్యశాఖ ఆస్పత్రుల సిబ్బంది సంఘం మహబూబ్‌నగర్‌శాఖ అధ్యక్షుడు నేడొక ప్రకటలో ఆందోళన వ్యక్తం చేశారు.

బల్గేరియా ప్రధానితో స్వరణ్‌సింగ్ చర్చలు

సోఫియా, జూన్ 29 (పిటిఐ)

ఉభయ దేశాలమధ్య ఆర్థిక, విజ్ఞాన సాంకేతిక రంగాలలో సహకారానికి సంబంధించిన వివిధ సమస్యలపై బల్గేరియా ప్రధానితో భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు చర్చలు జరిపారు.

బల్గేరియా విదేశాంగ మంత్రి కూడా చర్చలలో పాల్గొన్నారు.

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher K. R. Nandagopal L.M.E.E. Editor Guru Sastry

స్వయం ఉపాధి పథకాలకు 2కోట్ల మంజూరికై యోచన

నగరసభలో మంత్రిఖాట్టం ప్రకటన

హైదరాబాద్, జూన్ 29

విద్యావంతులైన యువకులకు స్వయం ఉపాధికల్పనా పథకాలకోసమై రెండుకోటి రూపాయలు మంజూరు చేయడానికై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి చెప్పారు

బస్సుచార్జీల హెచ్చింపునకు నిరసనగా రాష్ట్రవిద్యార్థి, యువజన, సంక్షేమమండలి హోటల్ నాగార్జునలో నిన్న ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విషయం చెప్పారు.

నిరుద్యోగులైన ఐదులక్షలమంది విద్యావంతులైన యువకులకు వర్తమాన సంవత్సరంలో ఉద్యోగావకాశాల కల్పనకై ప్రభుత్వం పథకాన్ని సిద్ధం చేసినదని ఆయన చెప్పారు.

వీరికి సాంకేతిక, సాంకేతికేతరరంగాలలో శిక్షణ ఇస్తారు

మండలి ప్రధాన సంహాదారుశ్రీసయ్యద్ ఖుద్దీస్ హసన్ అధ్యక్షత వహించారు

సామాన్యుల భరించరానంతటి ధరుణంగా ఆర్ టి సి. వారు తమ బస్సుల రేట్లు పెంచారని సమావేశంలో వక్తలు విమర్శించారు తక్కువ చార్జీ తీసుకొని ఎక్కువ సౌకర్యాలతో ప్రజలకు రవాణా సదుపాయాలు సమకూర్చాలన్న పంపుతోనే బస్సు సర్వీసులను జాతీయం చేసారన్న మౌలిక అంశాన్ని ఆర్.టి.సి అధికారులు మరచిపోయారని సమావేశంలో ఆరోపించారు

మండలి ఉపాధ్యక్షుడు ఎఫ్ ఆర్, ఖాన్ వందన సమర్పణ చేస్తారు.

క్షిపణి స్థావరాలపై అమెరికా రష్యా మధ్య అంగీకారం

మాస్కో, జూన్ 29 (యు పి ఐ)

అంతర్ఖండాంతర వాహక క్షిపణి పయోగ స్థావరాల నిర్మాణం ఇక చేపట్టరాదని ప్రెసిడెంట్ నిక్సన్, క్రెమ్లిన్ నాయకులు దాదాపు అంగీకరించారని ప్రెట్ హౌస్ వర్గాలవారు గత రాత్రి చెప్పారు పరస్పర రక్షణ స్థాయిలో ఉన్న అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంలో భాగంగా యీ అంగీకారం కుదుర్చుకున్నారు

ఇతరఖండాలనుండి దాడికి బాంబులను తీసుకు వస్తున్న రాకెట్లను పరగొట్టడానికై వంద కొపున క్షిపణులను ఉంచుకోవడానికి పిలిచిన రెండేసి స్థావరాలకు మాత్రమే తమ కార్యక్రమాన్ని పరిమితం చేయాలని 1972లో అమెరికా-రష్యా, అంగీకరించాయి

అమెరికా ఒక స్థావరాన్ని, రష్యా ఒక స్థావరాన్ని మాత్రమే నిర్మించాయి. రెండవ స్థావరాన్ని నిర్మించాలనుకోవడం లేదని ఉభయ దేశాలు ఇంతకు పూర్వమే పకటించాయి.

రామగుండం థర్మల్ కేంద్ర స్థలనిర్ణయం కాలేదని వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 29

రామగుండంలో భారీ థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నియమించిన స్థల నిర్ణయం సంఘం నివేదిక అందవలసి ఉందని విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ టి. రాజారాం రాష్ట్ర విధానసభలో నేడు చెప్పారు.

కేంద్ర యాజమాన్యాన వెయి మెగావాట్ల కంటే హెచ్చు ఉత్పత్తి శక్తి కలిగిన భారీ థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాల ఏర్పాటు ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం స్థల నిర్ణయ సంఘాన్ని నియమించినదని శ్రీ రాజారాం, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీవి. శ్రీకృష్ణ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 1974 మార్చిలో రామగుండంలోని వివిధ పదేశాలను పరిశీలించినఈసంఘం కేంద్ర ప్రభుత్వానికి తన నివేదికను పంపవలసి ఉన్నదని ఆయన అన్నారు. ఈ సంఘం ఇతర రాష్ట్రాలలోకూడా ఐదారు స్థలాలను తనఖీ చేసినదని మంత్రి చెప్పారు

250 కోట్ల రూపాయల వ్యయంతో రామగుండంలో నిర్మాణమయ్యే థర్మల్ విద్యుత్ కేంద్రంలో రెండు వేల మెగావాట్ల విద్యుచ్ఛక్తిఉత్పత్తికాగలదని శ్రీ శ్రీకృష్ణ, శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా మంత్రి చెప్పారు

తమిళనాడు ప్రభుత్వం చేసినట్టుగా మన రాష్ట్రంలోని పాఠశాలలకు అనుమతి లభింపజేసే కార్యక్రమాన్ని త్వరితం చేయడానికై రిట్లీలో శాశ్వతంగా మన పతినిధి నొకరిని ఉంచాలని శ్రీ శ్రీకృష్ణ సూచించారు

కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రం మూడవదశ తొలి యూనిట్ పని త్వరలోనే పారంభమవుతుందని శ్రీ రాజారాం, శ్రీ శ్రీనివాసులురెడ్డికి చెప్పారు. ఇక రెండవ యూనిట్ పని రానున్న ఆరు మాసాలలో పారంభమవుతుందని ఆయన అన్నారు. ఈ రెండు యూనిట్లలో ఒక్కొక్కదానిలో 110మెగావాట్లవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

నాలుగవదశ తొలి యూనిట్ పని 1977 మార్చి, రెండవ యూనిట్ పని 1977 అక్టోబర్ వరకల్లా ప్రారంభమవుతాయని విద్యుచ్ఛక్తిశాఖ మంత్రిచెప్పారు

గాంధీ ఆసుపత్రిలో ఇతోధిక సౌకర్యాలు

నిధులు సమకూరగానే ఏర్పాటు చేసే యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 29

నగరంలోని గాంధీ ఆస్పత్రిలో సౌకర్యాలు పెంచడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు విధాన సభ సమావేశంలో చెప్పారు

శ్రీమతి జి ఈశ్వరీబాయి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ గాంధీ ఆస్పత్రి భవనాలలో రోగుల పడకలకు చాలినంతచోటు లేకపోవడం అసంతృప్తిని కలిగిస్తున్నదని నిధులు సమకూరగానే ప్రక్కనున్న భవనాలను పునర్నిర్మించాలని యోచిస్తున్నదని ఆయన అన్నారు గాంధీ ఆస్పత్రిలో ప్రస్తుతం 564 పడకలు ఉన్నాయని ఆయన చెప్పారు ప్రస్తుతం రోగుల పడకలకు చోటు చాలనందున వాటిని వరండాలలో ఏర్పాటు చేయవలసి వస్తున్నదని కూడా ఆయన అన్నారు

శ్రీ డి వెంకటేశం అడిగిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ నగరంలో మరో పెద్ద ఆస్పత్రి నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు రాష్ట్రంలోని ఆస్పత్రుల అభివృద్ధికి కూడా ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన అన్నారు. ఆస్పత్రుల సభాపతి నిందూలను ఘనర్మళ్ళపరిచే రీతిన దలచినట్లు కూడా ఆయన అన్నారు

మహారాష్ట్రలోపాలపొడి అమ్మినఉద్యోగులకు శిక్ష

నాందేడ్, జూన్ 29 (పిటిఐ)

మహారాష్ట్రలో కరవు ఏర్పడి ఒక తాలూకాలో గర్భిణి స్త్రీలకు, పిల్లలకు ఆహారంగా ఇవ్వడానికై ప్రభుత్వ పథకాన్ని సరఫరా చేసిన పాలపొడిని అమ్మివేసి ఆ డబ్బును వినియోగం చేసుకున్నారు ఈ పాలపొడి రబ్బాలను కేంద్ర ప్రభుత్వం పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రియా, చెకోస్లావేకియాల నుండి సహాయంగా అందిన స్టాకు నుండి మహారాష్ట్ర ప్రభుత్వానికి సరఫరా చేసింది

ఈ కేసులో మొత్తం 164 మంది సాక్షులను పరీక్షించారు. విచారణ 1973లో ప్రారంభమైంది

ఈ కేసులో మొత్తం 15 మంది ముద్దాయిలపై విచారణ జరిపి ఎనిమిదుగురిపై కేసు కొట్టివేశారు విచారణ జరుగుతున్న కాలంలో ఒక ముద్దాయి మరణించాడు మిగతా ఐదుగురికి శిక్షలు పడ్డాయి

పై ఐదుగురు నేరస్తులు 1968 లో 16 వందల డ్రమ్ము నిండా వచ్చిన పాలపొడిని అమ్మివేసి ఆ డబ్బును వినియోగం చేసుకున్నారు ఈ పాలపొడి రబ్బాలను కేంద్ర ప్రభుత్వం పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రియా, చెకోస్లావేకియాల నుండి సహాయంగా అందిన స్టాకు నుండి మహారాష్ట్ర ప్రభుత్వానికి సరఫరా చేసింది

నెయ్యిలో కల్తీ నిరోధానికి చర్యలు

విధానసభలో ఆరోగ్య మంత్రి రాజమల్లు వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 29

నెయ్యిలో కల్తీచేసి అమ్ముతున్నవారిని పట్టుకొనడానికై ప్రభుత్వం తగు ప్రయత్నాలు చేసున్నదని ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు విధానసభలో చెప్పారు

నెయ్యిలో జంతువుల కొవ్వును కలుపుతున్నారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎమ్ నారాయణరెడ్డి నేడు సభలో లేవదీసిన సావధాన తీర్మానానికి జవాబిస్తు ఈ విషయాన్ని కళ్ళారాచూచినవారే కొందరు తనతో చెప్పారని మంత్రి శ్రీ రాజమల్లు అన్నారు

కల్తీ నెయ్యి తయారుచేసున్నవ్యక్తులను గురించి అదితయారవుతున్న సలాలను గురించి తనవద్ద సమాచారం ఉన్నదని, వాళ్లను పట్టుకొనడానికి మరికొంత వ్యవధి కావాలనీ ఆయన చెప్పారు.

ఈ విషయంలో మరికొన్ని వివరాలను త్వరలోనే సభకు అందజేస్తానని ఆయన అన్నారు

కాంగ్రెస్ స్వాతంత్ర్య యోధుల సమావేశం

హైదరాబాద్, జూన్ 29

హైదరాబాద్ కాంగ్రెస్ స్వాతంత్ర్య సమరయోధుల సమావేశం జూలై 2న ఉదయం 9 గంటలకుగాంధీభవన్‌లో జరుగగలదని ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ పాగాపుల్లారెడ్డి పకటించారు. పి సి సి ప్రధానకార్యదర్శి శ్రీ టి హయగ్రీవాచారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు ప్రారంభోపన్యాసం చేస్తారు శ్రీ దిగంబరరావు బిందూ అధ్యక్షతవహిస్తారు. పి సి సి అధ్యక్షుడు శ్రీ వి వెంకటనారాయణ ప్రత్యేకసంచికను ఆవిష్కరిస్తారు.

కరియప్ప పదవీ విరమణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 29

నగరంలోని భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం జనరల్ మేనేజర్ శ్రీ సి. బి కరియప్ప నేడు పదవీ విరమణ చేసారు 1965లో స్విచ్ గేర్ విభాగం పాలనాధికారిగా చేరిన శ్రీ కరియప్ప 1967లో హైదరాబాద్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్‌గా నియమితులయ్యారు.

శ్రీ కరియప్ప జనరల్ మేనేజర్‌గా ఉన్నకాలంలో ఈ కర్మాగారం బహుముఖాభివృద్ధిచెంది ఎగుమతులు ప్రారంభించినది రామచంద్రాపురం అభివృద్ధికి కూడా ఆయన ఎంతో కృషి చేసారు

సీనియర్ డిప్యూటి జనరల్ మేనేజర్ శ్రీ ఎం. ఆర్. నాయుడు, శ్రీ కరియప్ప పదవీ బాధ్యతలను స్వీకరిస్తున్నారు.

తెల్లకాగితం, నోటు పుస్తకాలు సక్రమపంపిణీకి చర్యలు

విధానసభలో మంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 29

తెలుగాగితం కొరత, విద్యార్థుల నోటుపుస్తకాల ధరలు పెంచివేయడాన్ని గూర్చి రిపబ్లికన్ సభ్యులు శ్రీమతి జె. ఈశ్వరీబాయి నేడు రాష్ట్ర విధానసభలో సావధాన తీర్మాన రూపంలో ప్రభుత్వపు ధృష్టికి తీసుకువచారు

పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ సి. హెచ్. వెంకటరావు సమాధానంచెబుతూ కేంద్రప్రభుత్వం రాష్ట్రంలో విద్యార్థుల అవసరాలకుగాను 2వందల టన్నుల తెలుగాగితం కేటాయించినదని విద్యార్థుల అవసరాల మేరకు కాగితం సరఫరాకు ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదని చెప్పారు తెల్ల కాగితం పంపిణీని పర్యవేక్షించడానికై రాష్ట్ర స్థాయిలోకూడా ఒక సమన్వయ సంఘాన్ని నియమించనున్నట్లు మంత్రి చెప్పారు

కాగితం సరఫరాలో రాష్ట్రావసరాలకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలనిరాష్ట్రంలోని కాగితంమిల్లుల యజమానులను ప్రభుత్వం ఆదేశించినదనికూడా మంత్రి చెప్పారు కాగితం కొరత దేశం అంతటా ఉన్నదే నని, పరిస్థితిని అధిగమించడానికి ప్రభుత్వం చర్యలు గైకొంటుందని మంత్రి అన్నారు

అంతకుముందు శ్రీమతి ఈశ్వరీబాయి మాట్లాడుతూ కాగితంకొరత వ్యాపారులు సృష్టించినదని, బ్లాక్‌మార్కెట్ దారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఆరోపించారు. గతసంవత్సరం 25 పైసలకు అమ్మిన స్కూలు నోటుపుస్తకాలు యీ యేడాది రూపాయికి అమ్ముతున్నారని దొంగసిల్వలను బయటకులాగి ప్రభుత్వం విద్యార్థులను అధికధరలనుండి కాపాడాలని ఆమె అన్నారు.

సోమానీ నిర్వహణలో ఉన్నరాజమండ్రి పేపర్‌మిల్లు, రాష్ట్రావసరాలను ప్రభుత్వ ఆదేశాలను ఖాతరు చేయకుండా తెల్లకాగితాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసున్నదని శ్రీవంకా సత్యనారాయణఅన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతోపాటు నోటుపుస్తకాలనుకూడా పంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు గైకొనాలని శ్రీ సి. వి. కె. రావు సూచించారు.

కె. వి. రఘునాథరెడ్డికి నగరంలో సన్మానం

హైదరాబాద్, జూన్ 29

కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనశాఖ మంత్రి శ్రీ కె. వి రఘునాథరెడ్డి ఇటీవల జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభకు హాజరై తిరిగి వచ్చిన సందర్భంగా ఆయన గౌరవార్థమై జూలై 1న సాయంత్రం 6.30 గంటలకు మింటు కాంపౌండ్‌లో సన్మానసభ ఏర్పాటయింది.

మింట్ కాంపౌండ్ సిబ్బంది, నగరంలోని వివిధ కార్మిక సంఘాల నాయకులు ఈ సన్మాన సభను ఏర్పాటు చేశారు.

జంట నగరాలలోని వివిధ కార్మిక సంఘాలు, సంస్థలు ఈ సభలో పాల్గొనవలసిందిగా ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ గోకారామస్వామి విజ్ఞప్తి చేశారు.

శిలాపాతంవల్ల 25 మంది మృతి

బొగోటా, జూన్ 29 (ఎ ఎఫ్ పి)

ఇక్కడి సమీపంలోని పర్వతపార్శ్వాలనుండి భారీ కొండ రోడ్డుపై సగానికిపైగా మంది మరణించారు మంచుపెక్కలు పడి గాయపడ్డారు

టెక్స్‌బుక్ ప్రెస్ ఎన్.జి.వోల సంఘం

హైదరాబాద్ జూన్ 29

ప్రభుత్వ టెక్స్ట్ బుక్ ప్రెస్ తెలంగాణా ఎన్ జి వోల సంఘం కార్యవర్గ సభ్యులుగా కింద్రివారు ఎన్నికైనారు

శ్రీయుతులు వి కృష్ణమూర్తి అధ్యక్షులు, బి నుంగోపిరావు ఉపాధ్యక్షులు, జి గంధయ్య కార్యదర్శి, పి రామేశ్వర్ యాదయ్య సంయుక్త కార్యదర్శులు వి. వెంగళరావు కోశాధికారి.

ఆగ్ మార్క్

రుచికరమైన భోజనాలకు
లంగర్ బ్రాండ్
మసాలాలు వాడండి
ట్రేడ్ మార్క్
గేరంటెడ్
ఆనంద్‌జి జీవరాజ్‌రావు
సికింద్రాబాద్
లంగర్ బ్రాండ్ మసాలాలు అన్ని దుకాణంలలో లభిస్తుంది
హైదరాబాద్ ఫోన్ 41213

(IZRA)

గ్రామ: Uttam Beej ఫోన్. 68074

అగ్రికల్చరల్ కన్సల్టెన్సీ సప్లై అండ్ సర్వీసెస్

(రిజిస్టరయిన వ్యవసాయ విత్తనముల తయారీదారులు)

6 3 287/288, హిందీనగర్ గోపిమహల్, హైదరాబాద్ 500012 (ఆం.ప్ర.)

గ్యారంటీ తాజా విత్తనాలను అమ్మకం చేస్తున్నారు:

1. జొన్నలు: సిఎస్‌హెచ్. 1, సిఎస్‌హెచ్. 4 మరియు 802
2. సజ్జలు: హెచ్‌బి-3
3. మొక్కజొన్నలు: గంగ-5
4. అముదము: అరుణ ఆర్-38 మరియు 157-3
5. వరి ధాన్యం: తెల్ల హంస, రత్న, మసూరి మరియు సి-12829
6. ప్రత్తి: హెచ్-4
7. పెసలు: సెలెక్ట్-45

ఎరువుల కొరతను ఎదుర్కోవటానికి అజో ఆర్ రకో బాక్టీరియల్ కల్చర్లను ఉపయోగించండి. వినాశకరమగు వ్యాధుల బారినుండి కాపాడుటకు మైక్రోన్యూట్రియంట్ పౌడర్లు లేదా అయిన మికనెల్‌ను ఉపయోగించండి ॥

(తెలంగాణా ప్రాంతానికి డిస్ట్రిబ్యూటర్లు)

(ezrez)

మంచిరుచి. ఎక్కువ శుభ్రమైన
గోపాల్
జాఫ్రాని పత్తి
Zafrani
హరిచంద్ శ్రీ గోపాలు

హైదరాబాద్ సాకిన్లు,
చాలిజాసోర్ సుల్తాన్‌బజార్,
రాయల్ బ్రాంచి సోర